# వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 25, ఫిబ్రవరి, 2023 16 పేజీలు


## ప్రజా పోరాటాలకు సన్నద్ధం కావాలి




సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు 16లో..





## రేషన్ కార్డుల.. జాడేదీ?

- ఏడేళ్లుగా ఎదురుచూపులు
- అర్హులైన రేషన్ కార్డు లబ్దిదారులు నిరీక్షణ
- సంక్షేమ పథకాలు అందక ఇబ్బందులు

2 లో..

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ : కొత్త రేషన్ కార్డు కోసం చాలా ఏండ్ల నుంచి జిల్లా వ్యాప్తంగా ఎన్నో కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి. ఈ నిరీక్షణ ఎప్పటి వరకు తప్పుతుందోనని అర్హులైన రేషన్ కార్డు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దారిద్ర్య రేఖకు దిగువగానే ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది. రేషన్ కార్డు ఆధారంగానే నివాసం, కుల, ఆదాయం ధృవీకరణ పత్రాలు, గృహ నిర్మాణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేర్వేరుగా ఆరోగ్యశ్రీ పీఎంజేపి పథకాలతో వైద్య సౌకర్యాలు ప్రభుత్వాలు అందిస్తున్నాయి. ఈ పథకాల ప్రయో జనాలు అందాలంటే పేదలకు రేషన్ కార్డు ఉండాలి. కాగా రేషన్ కార్డు లేకపోవడంతో సంక్షేమ పథకాలు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



## సైఫ్ ఉద్దేశ్యపూర్వకంగానే ప్రీతిని వేధించాడు

- ప్రీతి ఆత్మహత్యాయత్నానికి వేదింపులే కారణం
- ఈ ఘటనను ర్యాగింగ్‌లా కాకుండా బాసింగ్‌లా చూస్తున్నాం
- పోలీసులు రియాక్ట్ కాలేదన్నది అవాస్తవం
- ఈ ఘటనకు రాజకీయ రంగు పులమొద్దు
- విలేకరులతో వరంగల్ సీపీ రంగనాథ్
- ప్రీతి ఆత్మహత్య కేసులో సైఫ్ అరెస్ట్
- ఖమ్మం జైలుకు తరలింపు

వివరాలు మెయిన్‌లో





ప్రభాతవార్త వరంగల్ క్రైం : మెడికో సీనియర్ విద్యార్థి సైఫ్ కావాలనే ప్రీతిని వేధించినట్లు తమ విచారణలో వెల్లడైందని వరంగల్ సీపీ ఏవీ రంగనాథ్ అన్నారు.ఈ విషయమై ఎందుకు తనను వేదిస్తున్నావంటూ ప్రీతి సైఫ్‌కు వాట్సాప్ ద్వారా మెసేజ్‌లు కూడా చేసిందని ఆయన వివరించారు.

## ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి



16లో..

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మున్సిపల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు, పట్టణ ప్రాంతాలలో రెండు పడకల గదుల నిర్మాణం, 58, 59, 76

## సింగరేణి కేసీఆర్ కుటుంబానికి ఏటీయం లాంటిది



2 లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి

సింగరేణీ ప్రయివేటీకరణ అంటూ బిఆర్ఎస్ ప్రభుత్వం విషపూరిత ప్రచారం చేస్తున్నారని బిజెపి స్టేట్ చీఫ్ బండి సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం కాటారం మండలకేంద్రంలోని ఎల్‌జి గార్డెన్‌లో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మహదేవపూర్, మహాముత్తారం, పలిమెల, మల్హర్ రావు మండలాల్లో బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర మొదటి విడత ముగింపు సందర్భంగా, మంథని నియోజకరవర్గ బూత్ కమిటీ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.

- సింగరేణి ప్రయివేటీకరణ అంటూ అబద్ధపు ప్రచారం
- కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల లాభాలెవరికీ...?
- మంథని గడ్డ పవర్ ఫుల్ గడ్డ...
- హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్న బిఆర్ఎస్
- కేసిఆర్ స్వంత ఆస్తులను పెంచుకుంటుండు..
- బిజెపి ఆదరణను ఓర్వలేకనే తప్పుడు ప్రచారాలు
- బిజెపి చీఫ్ బండి సంజయ్

# సింగరేణి కేసీఆర్ కుటుంబానికి ఏటియం లాంటిది

(మొదటి పేజీ తరువాయి..)

సింగరేణీలో రాష్ట్రానికి 51శాతం ఉన్న బిఆర్ఎస్ ప్రయివేటీకరణ చేస్తుందా, కేవలం కేంద్రానికి 49శాతం వాట ఉన్న బిజేపి ప్రభుత్వం ప్రయివేటీకరణ చేస్తుందా అని అన్నారు. కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు మాత్రమే బిఆర్ఎస్ నాయకులు పూనుకున్నారని విమర్శించారు. ఇప్పటికే బిజేపి రాష్ట్రంలో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేసుకుంటూ కాలం వెల్లదీస్తున్నారన్నారు. ప్రజలకు ఏసమస్యలు వచ్చినా వెంటనే అక్కడ బిజేపి ఉంటుందని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో, మంథని గడ్డపై కాషాయ జెండా ఎగుర వేయడం ఖాయమన్నారు. ఇప్పటికే ఆదిశగా ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు. ప్రయివేటు కంపెనీలకు సింగరేణీని అప్పజెప్పి ఇప్పటికే 20వేల కోట్ల స్కాం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలోని 56నియోజకవర్గాల్లో ఇప్పటికే ప్రజా సంగ్రామయాత్ర చేపట్టి విజయవంతం చేసుకున్నట్లు తెలిపారు. మంథని ప్రాంతం చాలా పవర్ ఫుల్ అని, వేద మంత్రాలకు నిలయం, కవులు, కళాకారులకు పుట్టినిల్లు మంథని ప్రాంతం అని అన్నారు. ఒకప్పుడు మొత్తం పచ్చని చెట్లతో కళకళలాడే అటవీ ప్రాంతం అని కానీ ప్రస్తుతం వీరప్పన్‌లు ఎక్కువై అడవులు కనబడకుండా పోతున్నాయని అన్నారు. ఈప్రాంతంలో ఎప్పటి నుండో ఎంతమంది బెదిరించినా అప్పటి నుండి బిజేపి కార్యకర్తలు యుద్ధం చేస్తునే ఉన్నారని అన్నారు. మంథని గడ్డమీద కాషాయపు జెండా రెపరెపలాడే సన్నివేశాన్ని చూపడం ఖాయమన్నారు. నాకు, మాకు వెన్నంటి ఉన్న మంథనికి చెందిన నాయకుడు వెంకట నారాయణ రెడ్డిదని అన్నారు. అలాంటి పవర్ ఫుల్ గడ్డపై మాట్లాడడం సంబరంగా ఉందన్నారు. గతంలో ఈప్రాంతంలో ఎంతోమంది ఎన్నో రకాల ఇబ్బందులు పెట్టిన కానీ విద్యాసాగర్ రావు సస్యశ్యామల యాత్ర చేపట్టారని గుర్తు చేశారు. ప్రజలు కావాలని అనుకున్నారు కాబట్టే సస్యశ్యామల యాత్ర పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఏర్పాటు చేసి ఈప్రాంత ప్రజలకు ఏంచేశారో సమాధానం చెప్పాలన్నారు. కేసిఆర్ అల్లునికి మాత్రం పెట్రోల్ దొరుకుతుంది కానీ అగ్గిపుల్ల దొరకలేదని ఎద్దేవా చేశారు. దీనిపై సిబిఐ విచారణ చేపడితే బాగుంటేదేమోనని అన్నారు. ఏప్రాంతానికి పోయినా కానీ కాళేశ్వరం నీళ్లు ఇక్కడ ముద్దాడినంకనే పోతాయని ఆప్రాంత వాసులకు మాయమాటలు చెబుతూ మోసం చేస్తున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో కేవలం కేసిఆర్ కుటుంబమే బాగుపడిందని అన్నారు. ఈప్రాంతంలో సుమారు వేల ఎకరాల పంటలు మునిగి పోతున్నాయి కానీ నష్టపరిహారం మాత్రం రావడం లేదన్నారు. ప్రాజెక్టు వల్ల జాగలు, ఇండ్లు, భూములు అన్ని కోల్పోయారని అన్నారు. ప్రాజెక్టు కడితే అందరి బతుకులు బాగుపడుతాయని సహకరిస్తే ఇలాంటి పరిస్థితి ఎదురైందని అన్నారు. కాళేశ్వరం పేరుతో ముంచడమే కాకుండా ప్రస్తుతం సింగరేణీ గూర్చి మాట్లాడుతున్నారని అన్నారు. ఇప్పటికే తాడిచర్ల ఓపెన్‌కాస్ట్ గనులను ప్రయివేటు పరం చేసి కోట్లకుకోట్లు దోచుకుంటున్నారని అన్నారు. ప్రసుత్తం సింగరేణీకి సంబంధించిన పైసలు కేసిఆర్ కుటుంబానికి ఒక ఏటియంలాగా మారిందన్నారు. ప్రజల సమస్యలు క్షేత్ర స్థాయిలో తెలసుకోవడానికే పాదయాత్రలు చేపట్టినట్లు తెలిపారు. టిఆర్ఎస్ వాళ్లు ప్రజలకోసం అసలు రారని కేవలం ఎన్నికలు వస్తున్నాయంటేనే వస్తారని అన్నారు. సాధ్యం కానీ హమీలతో దొంగం వేషాలతో మారు వేషాలతో హమీలు ఇస్తారన్నారు. ఇలా మోసం చేసి ఓట్లు దండుకునేందుకే టిఆర్ఎస్, కాంగ్రెస్ వాళ్లు వస్తుంటారని కానీ ప్రజలు గమనించాలని గుర్తు చేశారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వచ్చే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీనే అని అన్నారు. రాష్ట ముఖ్యమంత్రి కేసిఆర్, వారి కుటుంబం రాష్ట్రాన్ని ఏవిధంగా దోచుకుంటుందో ఆలోచన చేయాలన్నారు. ఇటీవల జిల్లాకేంద్రానికి టిట్టర్ టిల్లు వచ్చాడట అని ఎద్దేవా చేశారు. మాపై కోర్టు ఆర్డర్ కూడా తెచ్చారని అందుకే తాము పేరు తీయడం లేదన్నారు. నాపేరు తీయద్దొని కోర్టు నుండి ఆర్డర్ తీసుకు వచ్చిన పిరికిపంద కేసిఆర్ కొడుకు అని అన్నారు. తండ్రి పేరు చెప్పుకొనే రాజకీయాల్లో వచ్చిన ఘనత కేసిఆర్ కొడుకుదని అన్నారు. కేసిఆర్ అనే పేరును పక్కకు పెడితే ఎవరెవరూ ఎక్కడ ఉంటారో ఆలోచన చేసుకోవాలని హితవు పలికారు. బండి సంజయ్ అనే వ్యక్తి మోసపూరితంగా నాయకుడు కాలేదన్నారు. కష్టపడి ప్రజల కోసం పని చేసి నాయకులం అయ్యామని అన్నారు. 2005నుండి 2011వరకు 5సంవత్సరాల పాటు దేశం కోసం, ధర్మం కోసం జైలుకు పోయిన వ్యక్తి బండి సంజయ్ అని గుర్తు చేశారు. ధర్మం కోసం అనేక సందర్భాల్లో అరెస్ట్ అయిన వ్యక్తి బండి సంజయ్ అని అన్నారు. కొంతమంది మతతత్వ వాదులు నన్ను, నాకుఉటంబాన్ని చంపుతా అని బెదిరించినప్పుడు కూడా కాషాయపు జెండాను వదలకుండా జై శ్రీరామ్ అని పార్టీ కోసం హిందూ ధర్మం కోసం, హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం కోసం కష్టపడి పని చేసిన వ్యక్తి బండి సంజ్ గనుకనే బిజేపి రాష్ట్ర అధ్యక్షున్ని చేసిందన్నారు. అదే టిఆర్ఎస్‌లో ఎవరిని చేశారని ప్రశ్నించారు. దళితులను మోసం చేస్తున్న కుటుంబం కేసిఆర్ కుటుంబం కాదా అని అన్నారు. అనేక మందిని అన్ని వర్గాలను మోసం చేస్తునే ఉన్నారని అన్నారు. కేసిఆర్ కుటుంబంలోనే అనేమందికి అన్ని పదవులు ఉన్నాయని వీరు తెలంగాణ రాష్ట్రానికి ఏమేమి చేశారో తెలుసుకోవాలని అన్నారు. బిజేపిలో సామాన్య కార్యకర్తకు కూడా అత్యున్నత పదవులు వస్తాయని అన్నారు. చాయ అమ్ముకునే వ్యక్తిని దేశ ప్రధానిని చేసిన ఘనత భారతీయ జనతా పార్టీదన్నారు. టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా బడుగు బలహీన వర్గాలకు ఇస్తారా అని సవాల్ విసిరారు. కేసిఆర్ కుటుంబానికి తప్పా రాష్ట్రంలో ఎవరికి కేసిఆర్ అధికారం ఇవ్వడని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంతో అంతో క్షేమంగా ఉన్నారు అంటే అవి మోడీ ఇచ్చిన నిధులే అని అన్నారు. ప్రజలను అరిగోస పుచ్చుకుంటున్న పార్టీలు టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలన్నారు. సర్పంచ్‌లకు నిధులు ంజూరు చేసి కాతాల్లో వేస్తే కేసిఆర్ రాత్రికిరాత్రే నిధులను దారి మళ్లింపు చేశారని అన్నారు. మోటర్లకు మీటర్లు పెడుతామని రుణం ఇవ్వండి అని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసింది కేసిఆర్ అని అన్నారు. కానీ రైతులకు, ప్రజలకు బిజేపిపై విష ప్రచారం చేస్తూ అబద్ధపు ప్రచారాలు చెప్పుకుంటుందన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చాక పేద, బడుగు, బలహీన వర్గాలకు ఉచిత విద్య, వైద్యం అందించే బాధ్యత మాదేనని అన్నారు. నిల్వ నీడలేని పేదలందరికీ ఇండ్ల నిర్మాణం చేపట్టే బాధ్యతను తీసుకుంటుందన్నారు. నష్టపోయిన రైతులకు తెలంగాణలో ఫసల్ భీమా యోజనను అమలు చేస్తుందనని అన్నారు. ఈసమావేశంలో బిజేపి జాతీయ కార్యవర్గ సభ్యులు, పెద్దపల్లి మాజీ ఎంపి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి, బిజేపి రాష్ట నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి, వెన్నంపల్లి పాపయ్య, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్‌లు ఉదయ్ ప్రతాప్, రావుల రాంనాథ్, అనిల్ రెడ్డి, మల్లిఖార్జున్ రెడ్డి, సత్యపాల్ రెడ్డి, ఆకుల శ్రీధన్, బిజేపి జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, మండల ఇంచార్జ్ బండం వసంత రెడ్డి, బిజేపి జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఉడుముల విజయారెడ్డి, సర్పంచ్ లావణ్య, బిజేపి మండల అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి, పిలుమరి సంపత్, కోయాల్కర్ నిరంజన్, మల్కా మోహన్ రావు, శ్రీమాన్ నారాయణ, పోతరవేణి క్రాంతి, ఎడ్ల సదాశివ్, చిలువేరు సతీష్, కొయ్యడ సతీష్, నాంపల్లి రమేష్, బిజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగే రంజిత్ కుమార్, బిజేపి కాటారం మండల ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్ర ప్రసాద్, నాయకులు జాడీ లక్ష్మణ్ ఉన్నారు.









## డా.తెల్లం వెంకట్రావును పరామర్శించిన గిరిజన నాయకులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ డా.తెల్లం వెంకట్రావును దుమ్ముగూడెం మండలానికి చెందిన మాజీ సర్పంచ్ కణితి సమ్మయ్య దొర, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోడి చంటిబాబు శుక్రవారం భద్రాచలంలో పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురై గుండెకు శస్త్ర చికిత్స చేయించుకున్న వెంకటరావును వారు పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని భద్రాచలం ఏజెన్సీలో ప్రజలకు సేవలందించాల్సిందిగా వారు ఆకాంక్షించారు. త్వరగా ఆరోగ్యంతో కోలుకొని నూరేండ్లు ఆరోగ్యంతో ఉండాలని, గిరిజన ఇలవేల్పు దేవతలు అయిన సమ్మక్క సారలమ్మ తల్లులను ప్రార్ధించినట్లు వారు తెలిపారు.

## 200ల మంది విద్యార్థులు దుస్తులు పంపిణీ చేసిన రెడ్‌క్రాస్

భద్రాచలం, ప్రభాతవార్త :




ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వెనుకబడిన కొండారెడ్డి గ్రామాలలో 200ల మంది పాఠశాలల విద్యార్ధులకు శుక్రవారం యూనిఫాంలను పంపిణీని చేశారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఇండియన్‌రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర అద్యక్షురాలు తమిళసైసౌందరరాజన్ ఆదేవాల మేరకు స్మైల్ ఫౌండేషన్ సహకారంతో పూసుకుంటా, పాతరెడ్డిగూడెం, సుద్దగోతులగూడెం, నిడివిరెడ్డిగడెం, బండారుగుంపు, తిరుమలకుంట గ్రామాలలో నిర్వహించినట్లు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కో.ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్‌లు మహేశ్వర్‌రెడ్డి, ఉమ్మల దుర్గ, కే.రవి, కే.బాబు, బీ.పవన్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమం



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

ఈ సంవత్సరం అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న దృష్ట్యా భద్రాచలంలో శుక్రవారం స్థానిక అగ్నిమాపక అధికారి జీ.శ్రీనివాస్, సిబ్బంది భద్రాచలంలోని హోటల్స్, రెస్టారెంట్, లాడ్జీ, యాజమాన్యలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్నిప్రమాదాలు నివారించడానికి తీసుకోవాల్సిన చర్యలు, బహుళ అంతస్థులలో ఉండాల్సిన అగ్నిమాపక పరికరాలు వాటిని ఉపయోగించు విధానం గురించి వివరించారు.

## కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి ఆర్ధిక సహాయం

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలంలోని సారపాక గాంధీనగర్‌లో నివాసం ఉంటున్న కొప్పుల నాగేశ్వరరావు అనే వ్యక్తి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. అతని పాప 10వ తరగతి ఫైనల్ పరీక్షలకు సిద్ధం అవుతున్న సమయంలో స్కూల్ ఫీజ్ కట్టడానికి ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న బూర్గంపహాడ్ సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ బూర్గంపహాడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్‌లు రూ.10వేల ఆర్ధిక సహాయం అందజేశారు.

# వైద్యులు నిర్లక్ష్యంతో బాలింత దుర్మరణం ..!

-తల్లి మృతితో బాలుడు అనాధ -ములుగు ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యమే కారణమా ...? -ఆపరేషన్ చేసి కుట్లు తీయని వైనం -బాలింతకు కేసిఆర్ కిట్ ఇవ్వకుండా పంపించే .. -అనారోగ్యంతో ఎంజీఎంలో దుర్మరణం



**తాడ్వాయి, ప్రభాతవార్త :**

గొత్తికోయ మహిళకు బాలింత నొప్పులు రావడంతో నీలలతోగు గొత్తికోయగూడెం నుండి ములుగు సామాజిక ఆసుపత్రికి వెళ్ళెను. పరీక్షించిన వైద్యులు ఆపరేషన్ చేసి ప్రసూతి చేశారు. ఆ తరువాత కుట్లు ఇప్పకుండానే పసి బాలింతను ఇంటికి పంపించారు. అంతేకాకుండా బాలింతకు కేసిఆర్ కిట్ ఇవ్వాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి. ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కి నిర్లక్ష్యంగా వ్యవహరించి బాలింతను అంబులెన్స్‌లో గొత్తికోయ గూడెంకు పంపించెను. అదే రోజు మడకం జ్యోతి బాలింతకు అర్ధరాత్రి సమయంలో కడుపులో నొప్పి లేసింది. సమయం ఆలస్యం కావడంతో సర్పంచ్ సమ్మెరెడ్డి ట్రాక్టర్ ద్వారా రోడ్డుకు తరలించెను. అక్కడి నుండి కొడిశెల వైద్యుల సహాయంతో వరంగల్ ఎంజీఎంకు తరలించెను. నాలుగు రోజుల పాటు మృత్యువుతో పోరాడి గురువారం రోజు సాయంత్రం మృతిచెందింది. దీంతో తల్లి మృతిచెందడంతో జన్మించిన బాలుడు అనాధ అయ్యాడని, నీలాలతోగు గొత్తికోయగూడెం వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ములుగు సామాజిక ఆసుపత్రి వైద్యులు, స్టాఫ్ నిర్లక్ష్యం మూలంగానే మడకం జ్యోతి వైద్యం అందకుండా చనిపోయిందని ఆరోపించారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా నిర్లక్ష్యం చేస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని గొత్తికోయలు కోరుతున్నారు. అంతేకాకుండా ఆపరేషన్ చేసిన తరువాత వారం రోజుల పాటు ఆసుపత్రిలోనే ఉంచుకుని కుట్లు ఇప్పిన తరువాత కేసిఆర్ కిట్ ఇచ్చి ఇంటికి పంపించాల్సి ఉండెను. అలా చేయకుండా నిర్లక్ష్యం చేసి బాలింత మృతికి కారణం అయ్యారని ఆరోపించారు.

# బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే సుధాకర్‌రావు పరామర్శ



**పాలకుర్తి, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :** మండలంలోని బిక్యానాయక్ పెద్దతండాకు చెందిన మాజీ జడ్పీటీసీ గుగులోతు పార్వతి భర్త, సీనియర్ బీఆర్ఎస్‌పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ దేవానాయక్ ఇటీవల మరణించడంతో బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.సుధాకర్‌రావు శుక్రవారం పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవానాయక్ మరణం బాధాకరమని, బాధిత కుటుంబానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన చెప్పారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ వాసునాయక్, సర్పంచ్ వాలు నాయక్, పోశాల వెంకన్న, సంపత్, శ్రీపాల్ వెంకన్న ఉన్నారు.

# కేటీఆర్ సభను విజయవంతం చేయాలి



**జఫర్‌గడ్, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :**

స్టేషన్‌ఘన్‌పూర్ నియోకవర్గ పరిధిలోని వేలేరు మండలకేంద్రంలో ఈనెల 27న జరిగే రాష్ట్ర మంత్రి కేటీఆర్ బహిరంగసభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ చైర్మన్, జఫర్‌గడ్ మండల ఇన్‌చార్జి మార్నేని రవీందర్ రావు పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో టీఆర్ఎస్‌పార్టీ మండలస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన రవీందర్‌రావు మాట్లాడుతూ మండలంనుంచి పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు సుమారు 2500 మంది బహిరంగసభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు, జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకం రావు, వైస్ఎంపీపీ కొడారి కనకయ్య, శంకర్, పార్టీ నాయకులు రాజేష్‌నాయక్, మోహన్‌రావు, అయోధ్య సుధాకర్‌బాబు, రవి పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి



**దుగ్గొండి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

విద్యార్థులు ప్రశాంత వాతావంనంలో పరీక్షా కేంద్రాలకు వెళ్లి పరీక్షలు రాయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రామ్‌నాయక్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో విద్యార్థుల మానసిక స్థితిని భౌతికి స్థితిని మెరుగుపరుచుట కోసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి వాతావరణంలో వెళ్లి పరీక్షలు రాయాలన్నారు. పరీక్షలు అంటే ఎవరు భయపడవద్దన్నారు. క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. అనుకున్న గమ్యం నెరవేరాలంటే నిరంతరం కృషి చేయాలన్నారు. పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పవన్‌కుమార్, ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్, ఏఎన్ఎం రోజమ్మ, విజయలక్ష్మి, కోమల, ప్రభాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలను మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం



**పాలకుర్తి, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :**

ఎన్నికల ముందు ఎస్సీ వర్గీరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి అమలు చేస్తామని హామీ ఇచ్చిన బీజేపీ ప్రభుత్వం మాదిగలను నేడు మోసం చేస్తుందని ఎంఎస్‌పీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మందకుమార్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఎమ్మెస్సీ, ఎమ్మార్పీఎస్ అనుబంధాల సంఘాల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టకుండా బీజేపీ మోసం చేస్తుందని అన్నారు. ఏబీసీడీ వర్గీకరణ కోసం మార్చి 15న రాజధాని దిగ్బంధం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం నాయకులు కొయ్యడ మల్లేశ్, సోమశేఖర్, చెరుపల్లి యాదగిరిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి



**దుగ్గొండి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంత ప్రజలు కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కిరణ్‌రాజ్ అన్నారు. మండలంలోని మర్రిపల్లి గ్రామంలో గురువారం కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందత్వాన్ని నివారించేందుకు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. కళ్లు మందగించిన వెంటనే కంటి శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకొని అద్దాలు పొందాలన్నారు. కండ్లను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. కండ్లల్లో నలకలు రాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వనమాల, ఆప్తాలిక్ ప్రసన్నజ్యోతి, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో నెక్కొండ వాసులు



**నెక్కొండ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

మండలంలోని శ్రీవెంకటేశ్వరస్వామి భక్తులు పది మంది మూడు రోజుల నుండి తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారికి సేవలందిస్తున్నారు. తిరుపతి తిరుమల దేవస్థానం అధికారులు ఆదేశాల మేరకు భక్తులకు రకరకాల సేవలు అందిస్తున్నామన్నారు. మరో ఐదు రోజులు సేవలను అందించగలమని వారు చెప్పారు. సేవలను అందిస్తున్న భక్తులు గిరగాని శ్రీనివాస్, తాటిపల్లి శివకుమార్, కొమ్ము రమేష్, బంధు, లక్ష్మణ్, కారింగుల సురేష్, గన్ను సత్యనారాయణ, గన్ను లత, దాసరి శ్రీనివాస్, రూపురెడ్డి సుధాకర్‌రెడ్డి గన్ను రాము పాల్గొన్నారు.


NATIONAL SEEDS CORPORATION LIMITED
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda,
Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635,
Mail ID- rm.secunderabad@indiaseeds.com

E-TENDER and OFFLINE TENDER NOTICE

The e-tender and offline tender is invited for **Sale of Sub-standard Seed 12211.64 qtls of various crop "As IS Where IS Basis"** as given in our web-site and tender form. The Bid may be downloaded from NSC E-Procurement portal **https://indiaseeds.eproc.in** or from NSC website www.indiaseeds.com. The last date for submission of Bids is **10.03.2023 at 2.00 P.M. and will be opened on same day at 2.30 P.M.** The detailed terms and conditions can be seen from tender schedule / website. Any changes will be placed only on NSC web-site.

No. QC 1(3)/SUB-STD/NSC: HYD/2022-23/ DATED 24/02/2023

(A BRITTO)
REGIONAL MANAGER




# అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

### ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

*పరకాల, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త)*

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం హన్మకొండలోని ఆయన నివాసంలో గీసుగొండ మండలం ఊకల్ గ్రామానికి చేందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు 30మందికి పైగా బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం ఆవిర్భావం తరువాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఎవరు ఊహించని విధంగా అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని అన్నారు. తెలంగాణలో మరోసారి



బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమాను వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ చిన్నపెల్లి కుమారస్వామి, మండల నాయకులు దక్క కిరణ్, మాజీ ఉపసర్పంచ్ దక్క సుధాకర్, ప్రధాన కార్యదర్శి, వార్డు సమెంబర్ దక్క శ్యామ్‌ప్రసాద్, మండల నాయకులు కొత్తగట్టు బాలకృష్ణ, దక్క బిక్షపతి, చిన్నపెల్లి బిక్షపతి, నాగరాజు, జన్ను సుదర్శన్‌రెడ్డి, చిన్నపెల్లి నవీన్, కళ్యాణ్, చక్రవర్తి, సోము, కోటిరెడ్డి, మేడ సురేష్, మేడ రాకేష్, చేరుపెల్లి నర్సింగం, కమలాకర్, జన్ను క్రాంతి, మంచాల రాజశేఖర్, దక్క ప్రశాంత్, చేరుపల్లి శ్రవణ్, చిన్నపెల్లి మహేందర్‌లతో పాటు తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రాజగోపురం శిఖర ప్రతిష్ట మహోత్సవం

### ఎమ్మెల్యే మంత్రి, జడ్పీచైర్ పర్సన్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

*పరకాల, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త)*



పరకాల నియోజకవర్గంలోని గీసుగొండ మండలంలో ప్రసిద్ది గాంచిన కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్వహించిన రాజగోపురం శిఖర ప్రతిష్ట మహోత్సవం శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజజీయర్ స్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ప్రతిష్టా మహోత్సవానికి ముఖ్య అతిథులుగా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు,. జడ్పి చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాగ శాఖలో హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ రాజగోపురం శిఖర ప్రతిష్టా వేదపండితులు సమక్షంలో చేపట్టారు. ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని స్థానిక శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుని కోరగా సానుకూలంగా స్పందించి మాస్టర్ ప్లాన్ సంబంధిత అధికారులతో చేయించి ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు. తప్పకుండా ఆలయ అభివృద్ధికి సీఎం కేసీఆర్‌ని కలిసి నిధులు మంజూరు చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంల ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ మండలి నాయకులు, కార్యకర్తలు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

*పరకాల, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త)*

హత్యకేసులో నిందితుడికి జీవిత ఖైదు, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెల్లడించారు. పరకాల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పరకాల మండలం కామారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొయ్యాడ రాజేష్ 2015లో హత్య చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారం చేపట్టి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసును శుక్రవారం జిల్లా జడ్జి కృష్ణమూర్తి, విచారణ జరిపారు. ముద్దాయి. కొయ్యడ రాజేష్‌కు జీవిత ఖైదుతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా కోర్టు కానిస్టేబుల్ సుధాకర్ చంద్రశేఖర్‌లను సీఐ పుల్యాల కిషన్ అభినందించారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*పర్వతగిరి, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త)*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గోపనపల్లి సర్పంచ్ మహేష్, ఎంపిపి కమలపంతులు, వైస్ ఎంపిపి ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు మహ్మద్ సర్వర్లు అన్నారు. ప్రభుత్వం ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి కృతనిశ్చయముతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని వారన్నారు. శుక్రవారం నాడు గోపనపల్లిలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కంటి పరీక్షలు నిర్వహించి కళ్లజోళ్లను అందించారు. ఉపసర్పంచ్ సూర అవోక్, ఎంపిటీసీ సూర రమేష్, ఉపాధ్యాయులు వైద్యాధికారి మల్టీ వర్కర్స్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణోత్సవం

*పర్వతగిరి, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త)*



మండలంలోని కల్లెడ శ్రీకొలను వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి శ్రీరంగనాథచార్యులు, తదితరులు పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన మంత్రి

*రాయపర్తి, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త)*

మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బండి లింగన్న స్వరూపల కుమారుడు బండి శేఖర్-అఖిల వివాహానికి హాజరై నూతన వదూవరులను రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షులు ఆకుల సురేందర్‌రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రెంటాల గోవర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కాంచపల్లి వంజరాణి, బీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండి ఉస్మాన్, దేవస్థానం డైరెక్టర్ చిన్నాల ఉప్పలయ్య, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు అయిత రామచందర్, సర్పంచ్ గారే నర్సయ్య, వార్డు మెంబర్ పోగులకొండ వేణు, మాజీ ఎంపిటిసి కంది ప్రభాకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, ప్రధాన కార్యదర్శి చందు రాముయాదవ్, జెరిపోతుల కృష్ణ, చందు, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# డబల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి

### ప్రజలను మభ్యపెడుతున్న బీఆర్ఎస్

### నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్

### పెసరు విజయచందర్‌రెడ్డి

*పరకాల, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త)*

డబల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి కార్యకర్తలు నేతలు సమన్వయంతో పని చేయాలని బిజెపి నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పరకాల మండలంలోని మల్లక్కపేట గ్రామంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు శక్తి కేంద్రం ఇంచార్జీ దయ్యాల దేవ్‌రాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజాగోస బిజెపి భరోసా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయచందర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హుస్నాబాద్ ప్రాభారీ గుజ్జ సత్యనారాయణరావు మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తి పూర్తిగా వైఫల్యం



చెందిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి బిజెపి రాష్ట్ర వ్యాప్తంగా కార్నర్ మీటింగ్ సభలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అవినీతి నియంతృత్వ కుటుంబ పాలన కొనసాగుతుందని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని ధీమావ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రైతు రుణమాఫీ లేక, దళితులకు, దళిత బంధు ఇవ్వకుండా, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకుండా ఫసల్ భీమా అమలు చేయకుండా కేసీఆర్ చేసిన మోసానికి ప్రజలంతా గోస పడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని అప్పు చేస్తే గానీ నెల గడిచే పరిస్థితి లేదని అన్నారు. బంగారు తెలంగాణలో సర్పంచ్‌ల ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయని ప్రశ్నించారు. గ్రామాల్లో జరిగే ప్రతి అభివృద్ధి పని కేంద్రం నిధులతోనే జరుగుతుందని అన్నింటిలో విఫలమైన కేసీఆర్ ప్రభుత్వం అన్నిట్లో విఫలం అయ్యిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుట్ట రవీందర్, బీజెపి జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు దయ్యాల దేవరాజ్, బూత్ అధ్యక్షులు రంగురాజేందర్, నాయకులు నగేష్, రాజు, రాజేశ్వరరావు, అల్లం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో విద్య-వైద్యానికి అధిక ప్రాధాన్యత

**- విద్యార్థులకు అభ్యాసన దీపికలు, ఎగ్జామ్ కిట్స్ పంపిణి**

**- రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పేద బడుగు, బలహీణ వర్గాల విద్యార్థులు, ప్రజలు విద్య వైద్యానికి దూరం కాకుండా కార్పొరేట్ స్థాయి సేవలను అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శుక్రవారం హనుమకొండ మర్కాజి, ప్రాక్టిసింగ్ పాఠశాలలో అభ్యాసన దీపికలు, ఎగ్జామ్ కిట్స్ పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞానానికై అభ్యాసన దీపికలు అందిస్తున్నామని తెలుపుతూ ఈ రోజు విద్యార్థులందరికీ పరీక్షలు రాయడానికి అవసరమయ్యే పరికరాలను అందించిన సంతోష్‌కి అభినందనలు తెలుపుతూ మన బస్తీ, మన బడి కార్యక్రమములో భాగంగా 12 రకాల మౌళిక సదుపాయలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అదే సమయంలో



కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడం జరుగుతుందని తెలుపుతూ ఈ రోజు పిల్లలతో కలిసి భోజనం చేయడం చాలా సంతోషాన్ని కలిగించిందని తెలిపారు.




## కేయూ వీసీని కలిసిన బ్రిటన్ యూనివర్శిటీ ఆచార్యులు



ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :

ప్రముఖ మైక్రో బయాలజీ ఆచార్యులు అభిర్స్విత్ విశ్వవిద్యాలయం బ్రిటన్, ఆచార్య శ్రీనివాసరావు రావెళ్ల విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ఆచార్య టి.రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇరువురు వివిధ అకాడమిక్ అంశాలు చర్చించారు. ఈమధ్య జరిగిన ముందస్తు అవగాహన ఒప్పంద కార్యక్రమంలో చర్చించిన అంశాలు ముచ్చటించారు. విశ్వవిద్యాలయ సైన్స్ విభాగ విద్యార్థులకు కావాల్సిన అవగాహనలు, మారుతున్న సాంకేతికత, ముఖ్యంగా మైక్రో బయాలజీ రంగంలో వస్తున్న మార్పులు, విద్యార్థులకు చేరవేసే విధంగా సూచనలు, సలహాలు అందించలని ఆచార్య రమేష్ కోరారు. ఆచార్య శ్రీనివాసరావును రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, అడ్జెంక్ట్ ఆచార్యులు ఆచార్య ఎ.సదానందం, ఆచార్య రామస్వామితో కలిసి వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ శాలువా, జ్ఞాపికతో సన్మానించారు.

# ప్రాకృతిక జీవన విధానమే అయుష్షును పెంచుతుంది




ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :

ప్రాకృతిక జీవన విధానమే ఆయుష్షను పెంచుతుందని సెంట్రల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ అనిత జగోట తెలిపారు. కేయూ జంతుశాస్త్ర, జీవరసాయన శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరుగనున్న జాతీయ సదస్సును డీన్ ఆఫ్ ఫ్యాకల్టీ ప్రొ.మల్లారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొ.మల్లారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యం, లైఫ్ సైన్సెస్ విభాగంలో శాస్త్ర పురోగతి జరగాల్సిన అవసరం ఉందన్నారు. యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రొ.అనిత జగోట మానవుని ఆయుష్షుపై జీవ గడియారాల ప్రభావం అనే అంశం మీద కీలకోపన్యాసం చేశారు. ఈసందర్భంగా ప్రొ.అనిత జగోట మాట్లాడుతూ జెనెటిక్స్, జీనోమిక్స్, ఫెనోమిక్స, ప్రొటీయోమిక్స్‌లాంటి నూతన సాంకేతిక శాస్త్రాలు ఈ జీవగడియారాలను అధ్యయనం చేయడానికి అవసరం అవుతాయన్నారు. ఎన్ఐఎన్ శాస్త్రవేత్త డాక్టర్ రాజేందరన మాట్లాడుతూ ఊబకాయం వలన షుగర్, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. జంతుశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ మామిడాల ఇస్తారి మాట్లాడుతూ సెమినార్ ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరించారు. రెండురోజుల పాటు జరిగే జాతీయ సదస్సుకు వందకు పైగా పరిశోధన పత్రాలు దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల నుంచిసమర్పించడానికి వచ్చాయన్నారు. కార్యక్రమంలో ప్రొ.వెంకయ్య, ప్రొ.షమిత, డాక్టర్. నారాయణ, డా.సుజాత డా.ఫాతిమా, జీవ రసాయన శాస్త్ర అధ్యాపకులు డా.మధుకర్, శ్రీనివాస్, డా.శశికళ పాల్గొన్నారు.

## కేయూ న్యాయశాస్త్రాస అధ్యాపకుడికి జాతీయస్థాయిలో గుర్తింపు

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :



కేయూ న్యాయశాస్త్ర విభాగ ఆచార్యులు డాక్టర్ ఎన్.సుదర్శన్‌కు జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది. దేశంలోని ప్రముఖ మార్కెటింగ్, రీసెర్చ్ సంస్థ ఫాక్స్ క్లూస్ ఇండియన్ టాప్ 100 ఎడ్యుకేటార్ అవార్డు -2022 ఎంపికచేసింది. డాక్టర్ సుదర్శన్ ఈ అవార్డును ఆన్‌లైన్‌లో అందుకున్నార. దేశవ్యాప్తంగా వందమందిని ఎంపికచేసిన అధ్యాపకుల జాబితాలో డాక్టర్ సుదర్శన్ చోటుదక్కించుకున్నారు. డాక్టర్ సుదర్శన్‌ను పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# అకౌంటింగ్‌లో పారదర్శకత జవాబుదారితనం అవసరం

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :

అకౌంటింగ్‌లో పారదర్శకత జవాబుదారితనం అవసరం అని కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అన్నారు. శుక్రవారం విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో నిర్వహించిన ప్రిన్సిపాల్స్, డ్రాయింగ్ ఆఫీసర్లు, సంబంధిత సహాయ రిజిస్ట్రార్‌లు, పర్యవేక్షకులతో నిర్వహించిన సమావేశంలో ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు. ఖాతాల, రాబడి వ్యయాలను అప్‌డేట్ చేయాలని, పబ్లిక్ మనీపై మన బాధ్యత చాలా ఉంటుందని అదే విధంగా యూనివర్శిటీ భవిష్యత్ కూడా ఉంటుందని, ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకురావాల్సిన ఆర్థిక ప్రయోజనాల విషయంలో ఎటువంటి రాజీ ఉండదని, డ్రాయింగ్ ఆఫీసర్లు, మరింత సమర్థవంతంగా పనిచేయాలని, నాక్‌నేపథ్యంలో సమన్వయంతో పనిచేయాలని, ఉద్యోగుల సామర్థ్యాలు పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాస రావు, ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్యతో పాటు క్యాంపస్ వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్,




డ్రాయింగ్ఆఫీసర్లు, సంబంధిత సహాయ రిజిస్ట్రార్‌లు, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## బంగారు తెలంగాణ భాజపాతోనే సాధ్యం

పాలకుర్తి, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :



బంగారు తెలంగాణ బీజేపీ పార్టీతోనే సాధ్యమవుతుందని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని శాతాపురం గ్రామంలో జరిగిన బీజేపీ భరోసా కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షత వహించగా జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, రాష్ట్రనాయకులు లేగ రామ్మోహన్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా మహేందర్ మాట్లాడుతూ బంగారు తెలంగాణ బీజేపీతోనే సాధ్యమని, గతంలో తెలంగాణను బంగారు తెలంగాణ చేస్తామని హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్ ప్రభుత్వం హామీలను విస్మరించారన్నారు. గతంలో మిగులు బడ్జెట్ కలిగిన రాష్ట్రాన్ని దాదాపు 5లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా తయారుచేశారని ఆరోపించారు. ప్రజలు బీజేపీవైపు చూస్తున్నారని వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మారం రవికుమార్, పట్టణ అధ్యక్షులు దుంపల సంపత్, తొర్రూరు గ్రామ అధ్యక్షులు అమరేందర్ పాల్గొన్నారు.

## కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలుసద్వినియోగం చేసుకోవాలి



రఘునాథపల్లి, ఫిబ్రవరి24ప్రభాతవార్త :

కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మండలప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని గబ్బెట గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ఎమ్మెల్యే రాజయ్య సందర్శించారు. కంటివెలుగు శిబిరంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కంటిచూపు సమస్యలతో బాధపడకూడదనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఆరోగ్య తెలంగాణలో భాగంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకరావడం జరిగిందన్నారు. కంటివెలుగు కార్యక్రమం ప్రపంచంలోనే అతిపెద్ద ఐస్క్రీనింగ్ పథకం అని, ఈ కార్యక్రమం విజయవంతమయ్యేలా ప్రజాప్రతినిధులు, అధికారుల, వైద్యులు, సిబ్బంది అందరు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో హాషీం, ఎంపీవో వెంకటేశ్వర్లు, గబ్బెట గ్రామసర్పంచ్ జిట్టెబోయిన రాజు, ఎంపీటీసీ గూడెల్లి శిరీష సురేష్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్, పార్టీ మహిళ అధ్యక్షురాలు తిప్పారపు మంత, తిప్పారపు రమ్య, పీహెచ్‌సీ సూపర్‌వైజర్ బిక్కునాయక్, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## మార్కెటింగ్‌శాఖ సంచాలకులు లక్ష్మీబాయిని కలిసిన బాల్దెవిజయసిద్దిలింగం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకులు లక్ష్మీ బాయిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కల వడం జరిగిందని మాజీ మార్కెట్ చైర్‌పర్సన్ బాల్దె విజయ సిద్దిలింగం తెలిపారు. ఈసందర్భంగా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకులు లక్ష్మీబాయిని కలిసి తాను రెండు సంవత్సరాలుగా అందించిన సహకారానికి గాను మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపారు. అలాగే జనగామ వ్యవ సాయ మార్కెట్ కమిటీలో పలు అభివృద్ధి పనులకోసం గాను నిధులు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. అందు కుగాను డైరెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు విజయసిద్దులు తెలిపారు.

# మహిళా క్రీడోత్సవాలను విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త
మహిళా క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో రెండోసారి ఘనంగా నిర్వహించనున్న మహిళా క్రీడోత్సవాలను దిగ్విజయం చేయాలని ప్రణాళిక నియోజకవర్గంలోని అన్ని మండలాల మహిళా సమైఖ్యలందరితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. నర్సంపేట పట్టణ మహిళా సమాఖ్య సంఘ సభ్యులచే ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి రెండోసారి ఘనంగా నిర్వహిస్తున్న క్రీడల్లో ఎక్కువ మందిని భాగస్వాములు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుంటి కిషన్, పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, కౌన్సిలర్లు దార్ల రమాదేవి, నల్ల భారతి, యువరాజ్, డీఎంసీ, ఏడీఎంసీ, సెల్ప్, టిఫ్, ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

నల్లబెల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త
గత మూడు రోజుల నుండి వేసవి కాలం ప్రారంభమైనట్లుగా ఎండ తీవ్రత పెరగడంతో మండల ప్రజలు వైద్య సిబ్బంది సూచించిన తగు జాగ్రత్తలను తప్పనిసరిగా తీసుకోవాలని నల్లబెల్లి ప్రభుత్వ వైద్యాధికారి పీబీ.ఆచార్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ వేసవిలో రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో చిన్నారులు, వృద్ధులు,



సాధ్యమైనంత వరకు బయటికి రాకుండా ఇండ్లలోనే ఉండాలని ఆయన సూచించారు. మండల ప్రజలు ఉదయం 9గంటల లోపు బయటికి వెళ్లి తమ పనులను చక్కదిద్దుకొని ఎండ తీవ్రత పెరగక ముందే ఇంట్లోకి రావాలని సాయంత్రం ఆరు గంటల తర్వాత ఉష్ణోగ్రతలు తగ్గినంకా బయటికి వెళ్లి రావాలని ఆయన పేర్కొన్నారు. సాధ్యమైనంత వరకు ఎక్కువ శాతం నీటిని సేవించి ఓఆర్ఎస్, పండ్ల రసాలను, మజ్జిగ ద్రవ పదార్థాలను సేవించాలని అదేవిధంగా మసాలలతో కూడిన మాంసాహారాలను తీసుకోకుండా సాత్విక ఆహారాన్ని భుజించాలన్నారు. అనేక కారణాల చేత వడదెబ్బ, డయేరియా మిగతా అనారోగ్య సమస్యలు ఎదురైనట్లయితే వెంటనే వైద్యులను స్పందించి తగు చికిత్స పొందాలని ఆయన సూచించారు. ఉష్ణోగ్రతల పెరుగుదలతో శరీరానికి నష్టం వాటిల్లకుండా నూలు దుస్తులనే ధరించాలని అదేవిధంగా అత్యవసరం అయితే తప్పా మధ్యాహ్నం వేళ బయటికి వెళ్లాలని ఆ సమయంలో గొడుగు, తలపై కప్పుకునే విధంగా చూడాలన్నారు. మండల ప్రజలు వైద్య సిబ్బంది సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన కోరారు.

# మన ఊరు మన బడి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలి



నల్లబెల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త
రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అన్ని సౌకర్యాలతో భలోపేతం చేసేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమాలను మునుముందుకు తీసుకెళ్లాలని ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో మన ఊరు మన బడి కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపిపి మాట్లాడుతూ సర్పంచ్‌లు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఎస్ఎంసి చైర్మన్ల సందేహాలను నివృత్తి చేయడంతో పాటు త్వరితగతిన మన ఊరు మనబడి కార్యక్రమాలను నాణ్యతతో పూర్తి చేసి వాడుకలోకి తీసుకురావాలని ఆమె సూచించారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో ఎన్నికైన పాఠశాలలు జిల్లాలోనే నల్లబెల్లి మండలంలో ముందు వరుసలో ఉండే విధంగా ముందుకు తీసుకెళ్లాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయ్‌కుమార్, మండల నోడల్ అధికారి ఏ.రామస్వామి, సంబందిత శాఖ ఎఇ చందర్‌రావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సర్పంచ్‌లు, ఎస్ఎంసీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# రికార్డుల నిర్వాహణ సమర్ధవంతంగా చేపట్టాలి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త
వైద్య సిబ్బంది తమవద్ద ఉన్నటువంటి రికార్డులను ఎల్లప్పుడు సమర్ధవంతంగా నిర్వహించుకోవాలని జిల్లా ప్రోగ్రామ్ అధికారిని పద్మశ్రీ అన్నారు. చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఆసుపత్రుల్లోని రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. అలాగే మాత, శిశు సంరక్షణకు సంబందించిన పనితీరు ఎలా ఉందో తెలుసుకున్నారు. పీహెచ్‌సి పరిధిలో చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాల పనితీరును స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిబ్బంది రోజు వారి విధులతో పాటు అందుకు సంబందించిన రికార్డులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రికార్డులు రోజువారిగా పురోగతి ఉంటేనే తమ పనితీరుకు నిదర్శనమన్నారు. సిబ్బంది ఆరోగ్య కార్యక్రమాలను నిర్లక్ష్యం చేయకుండా పూర్తి స్థాయిలో నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారిని సరోజ, పాల్గొన్నారు.



# గిర్నిబావిలో ద్విచక్రవాహనం చోరి



దుగ్గొండి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త
మండలంలోని గిర్నిబావిలో గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనాన్ని చోరీ చేసిన సంఘటన గురువారం రాత్రి నెలకొంది. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గిర్నిబావి వినాయక ఇండస్ట్రీ పక్కన సార ప్రశాంత్ తన ఇంటి ముందు ఉంచిన తన గ్లామర్ వాహనాన్ని టీఎస్24సీ0922 నెంబర్ గల ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు చోరీచేశారని, బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. సంఘటన స్థలాన్ని డీసీపీ కర్ణాకర్, ఏసీపీ సంపత్‌రావు, సీఐ సూర్యప్రసాద్, ఎస్ఐ నవీన్‌కుమార్‌లు పరిశీలించారు.

## నర్సంపేట వార్త

## ఉపాధిహామి పథకంను ఎత్తివేసే కుట్ర చేస్తున్న కేంద్ర ప్రభుత్వం



నర్సంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త
కేంద్ర ప్రభుత్వం నిర్ణయం వల్ల, ఉపాధి కార్డు పొందిన కూలీలు ఉపాధి పొందలేకపోతున్నారని, టెక్నికల్ సమస్యలతో ఉపాధి కూలీ పని చేసినా మస్టర్లో నమోదు కాకపోవడంతో నష్టపోతున్న కూలీలు త్వరలోనే వ్యవసాయానికి ఉపాధిహామి పథకాన్ని అనుసంధానం చేయాలని డిమాండ్. వ్యవసాయానికి ఉపాధిహామి పథకాన్ని అనుసంధానం చేసే వరకు గ్రామీణ స్థాయి నుండి పోరాటం చేస్తాం. ఎన్ఆర్ఈజీఎస్‌లో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌లో ఇసీటీఏ, సీవోసీఏ, ఏపీవో సమస్యలనా తెలంగాణ ముఖ్యమంత్రి, జిల్లా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద దృష్టికి తీసుకెళ్తాము. ఈ కార్యక్రమంలో ఏపీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోహన్‌రావు, టీసీల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగయ్య, టిఆర్ఎస్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్రామిరెడ్డి, సేవల సవల రాష్ట్ర కార్యదర్శి విజయ్, ఎఫ్ఎల్ఏ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల రవి, బీటీఆర్టీయు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, జేఏసీ వరంగల్ చైర్మన్ జాకబ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్నెపల్లిలో దొంగల హాల్‌చల్

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన డీసీపీ

నర్సంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



మండలంలోని లక్నెపెల్లి గ్రామంలో గురువారం రాత్రి దొంగలు హాల్‌చల్ చేశారు. ఒకరి ఇంట్లో చొరబడి నగలు దోచుకున్న అనంతరం మరో రెండు ఇండ్లలో దొంగతనాలు చేయడానికి యత్నించి విఫలం అయ్యారు. గ్రామానికి చెందిన సరోజన అనే మహిళా తన కూతురుతో పాటు ఇంట్లో నిద్రిస్తుండగా ముగ్గురు దొంగలు ఇంటి వెనుక వైపున తలుపులు పగలగొట్టి ఇంట్లో చొరబడ్డారు. పడుకున్న వారిని నిద్రలేపి కర్రలతో దాడి చేసి వారిపై ఉన్న 7.25 తులాల బంగారం. 20 తులాల వెండిపట్టీలు, 15వేల నగదును అపహరించుకుపోయారు. సంఘటన స్థలాన్ని వరంగల్ ఈస్ట్‌జోన్ డీసీపీ కర్ణాకర్, స్థానిక ఏసీపీ సంపత్‌రావు, పరకాల ఏసీపీ శివరామయ్యలు, స్థానిక సిఐ పులి రమేష్‌గౌడ్‌లు పరిశీలించి దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## లింగగిరిలో కంటివెలుగు శిబిరం ప్రారంభం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త
మండలంలోని లింగగిరి గ్రామంలో శుక్రవారం కంటివెలుగు కేంద్రం ప్రారంభమైంది. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే. శిబిరాన్ని గ్రామసర్పంచ్ మాదారపు భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కంటి సమస్యలు లోపంతో బాధపడే వారు శిబిరాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బూడిద రాజశేఖర్, వార్డు సభ్యులు పరకాల రాజన్న, మండ యాకాంబ్రం, సిబ్బంది కుండె శివాజీ, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# ములుగు అభివృద్ధికి రూ.2 కోట్లు ఎన్ఆర్ఈజిఎస్ నిధులు

**పీహెచ్‌సీలో రోగులకు సౌకర్యాలు కల్పించాలి**
**మిషన్ భగీరథ నీటి సరఫరా జరిగేలా చూడాలి**
**ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవిసుధీర్ యాదవ్**
**మాజీ ఎంపీపీ నల్లెల కుమారస్వామి మృతికి సంతాపం**




ములుగు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : ములుగు పట్టణం రోడ్ల ఏర్పాటుకు ఎన్ఆర్ఈజిఎస్ నిధులు రూ. 2 కోట్లు మంజూరయ్యాయని, త్వరలో ములుగు పట్టణంలో సిసి రోడ్ల పనులు ప్రారంభిస్తామని ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. ములుగు ఎంపీపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. మాజీ ఎంపీపీ నల్లెల కుమార స్వామి మృతికి సభ 2 నిమిషాలు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. నీటి పారుద శాఖ అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు అన్ని రకాల సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని తెలిపారు. మిషన్ భగీరథ డిపార్ట్‌మెంట్ వారికి వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి గ్రామానికి నీటి సరఫరా అయ్యేలా చూడాలని సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్తూరు ఎంపీటీసీ మసిపెద్ది పుష్పలత సత్యనారాయణ, కాశిందేవిపేట ఎంపీటీసీ స్వామి రావు, కొడిశెల కుంట ఎంపీటీసీ జాటోతు లాలు, ములుగు ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, రాయినిగూడెం ఎంపీటీసీ ఈక సరస్వతి, పత్తిపల్లి ఎంపీటీసీ నూనావత్ మహేష్ నాయక్, మండల కో ఆప్షన్ సభ్యులు యూనుస్, సర్పంచులు, ఎంపీడీఓ ఇక్బాల్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, డిప్యూటీ డిఎంఅండహెచ్ఓ డా. పోరిక రవీందర్, ఏపీఓ రాజు తదితరులు హాజరైనారు.

# ములుగు వార్త

ఈఎన్ఎం ఫోటో -3

పన్నులు చెల్లించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలి
-పసర గ్రామపంచాయతీ కార్యదర్శి పూనెం శరత్‌బాబు
గోవిందరావుపేట ప్రభాతవార్త:

పసర గ్రామపంచాయతీ ప్రజలు పన్నులను సకాలంలో పూర్తిస్థాయిలో చెల్లించి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములుగా కావాలని పంచాయతీ కార్యదర్శి పూనెం శరత్‌బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని పసర పంచాయతీ గ్రామంలో టాక్సీల వసూలు కార్యక్రమాన్ని పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శరత్ మాట్లాడుతూ.. ఫైనాన్స్ ఇయర్ పూర్తి కావస్తున్నందున ప్రజలు తమ టాక్సులు నిర్ణీత వ్యవధికి ముందే చెల్లించి రసీదులు పొందాలని సూచించారు. నూటికి నూరు శాతం పన్నులు మండలంలో పసర పంచాయతీని ముందు వరుసలో కావస్తున్నందున ప్రజలు తమ టాక్సులు నిర్ణీత వ్యవధికి ముందే చెల్లించి రసీదులు పొందాలని సూచించారు. నూటికి నూరు శాతం పన్నులు మండలంలో పసర పంచాయతీని ముందు వరుసలో ఉంచాలని కోరారు. పన్నులు సకాలంలో చెల్లించినట్లయితే తాము కూడా అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందుబాటులో ఉండి అవసరాలకు గుర్తించి అభివృద్ధి చేస్తామని అన్నారు. పూర్తిస్థాయిలో పనులు చెల్లించిన యజమానులను శరత్ అభినందించారు. తెలిసిన వారు పనుల చెల్లింపుపై తమకున్న అవగాహనను ఇతరులకు చెప్పి వెంటనే పన్నులు చెల్లించే విధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పనులు విభాగం సహాయకులు కుమార్, సీతయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# కమలాపురంలో కంటి వెలుగు



మంగపేట ఫిబ్రవరి24, ప్రభాతవార్త మంగపేట మండలంలోని కమలాపురంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీడీఓ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి సాధు మురళి ఆధ్వర్యంలో శుక్రవారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుదుముల లక్ష్మీనారాయణ ఆధ్యక్షతన ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు తెలంగాణా రాష్ట్రంలో కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసు కుని ఈపథకం రూపొందించిందని. ఈపథకాన్ని ప్రభుత్వ ఖర్చుతో ఉచితంగా తెలంగాణలోని అన్ని జిల్లాల ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి లోపాలు ఉన్న వారికి పరీక్షలు నిర్వహించి కళ్ళద్దాలు, అవసరమైన వారికి శాస్త్ర చికిత్సలు, మందులను ఉచితంగా అందజేస్తుందని తెలంగాణా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని కమలాపురం గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉచితంగా చేస్తున్న సేవలకు ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన వస్తుం దని కుదుముల లక్ష్మీనారాయణ అన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి మల్లసమ య్య, కటికనేని దినాకర్, కోడం సత్యనారాయణ, సబ్బోజు సత్యనారాయణ, మండల ఆర్గనైజింగ్ సెక్రేటరి చల్లగురుగుల తిరుపతి, మండల సోషల్ మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి, మండల మహిళా కమిటీ ఉపాధ్యక్షురాలు పంపన పార్వతి, దేవనపల్లి అనురాధా, నాగేందర్ గగ్గెర్ల వెంకటేశ్వర్లు, రవి,సమ్మయ్య,

# పశువులకు వ్యాధి నివారణా టీకాలు



కన్నాయిగూడెం, ప్రభాతవార్త : వింత వ్యాధితో చనిపోయిన పశువుల అనే శీర్షిక గల వార్త అందిన వెంటనే శుక్రవారం భుపతిపూర్ గ్రామం నందు పశువులకు వ్యాధి నిరోధక టికాలు వేశారు. ఈ కార్యక్రమంలో భూపతిపూర్ గ్రామ ఎంపీటీసీ రాంబాబు, కారోబార్ కుటుంబ రావు, పగడయ్య, గ్రామ రైతులు, పశువైద్య సిబ్బంది తిరుపతి ఎల్ఎస్ఏ, లక్ష్మీ ఓఎస్ తదితరులు పాల్గొన్నారు. లైవస్టాక్ అసిస్టెంట్ మాట్లాడుతూ.. గ్రామంలో పశువులకు ఎలాంటి అనారోగ్యంగా ఉన్న వాటిని గుర్తించి వెంటనే మాకు తెలియపరిచగలరని గ్రామ రైతులకు అవగాహన కలిపంచడమైనది.

# గర్భినులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## -బాలవికాస సంస్థ ఆర్గనైజింగ్ మేనేజర్ మంజుల రెడ్డి



గోవిందరావుపేట ప్రభాతవార్త: గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్య సంరక్షణ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని బాలవికాస సంస్థ ఆర్గనైజింగ్ మేనేజర మంజుల రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చలువాయి గ్రామపంచాయతీ కార్యాలయంలో సోసార్ బాలవికాస్ కమ్యూనిటీ డెవలప్మెంట ప్రోగ్రాం స్థానిక చల్వాయి సర్పంచ్ ఈసం సమ్మయయ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంజులరెడ్డి హాజరై మాట్లాడారు. కెనడా ఫండ్ ఫర్ లోకల్ వారి ఆర్థిక సహాయంతో పైలెట్ ప్రాజెక్ట్‌గా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న 24 ట్రెబల పాంశాలలను ఎంపిక చేసుకుని విద్యార్థినిలకు నెలసరిపై అవగాహన కల్పించారని అన్నారు. గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినిలకు నెలసరిపై అవగాహన కల్పించడంతోపాటు సానిటరీ ప్యాడ్, బర్నింగ మిషన్ అందించడం జరిగిందన్నారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో లవంచాయతీ కార్యాలయంలో ఈ ప్రాజెక్ట్‌లో భాగంగానే స్త్రీలకు ఒక్కొక్కరికి రెండు చొప్పున 2 ప్రో 360 మామ్ డ్రై ఫ్రూట్స్, సోప్ లాన్ కూడిన పొడరు, పండ్లు అందించడం జరిగింది అన్నారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ వసంత, ఐసిఐ సూపర్వైజర్ సుమతి, అంగన్వాడీ టీచర్లు కుసుమకుమారి, మోక్షారాణి, అరుంధతి, అలివేలు, గర్భిణీ స్త్రీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

## జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ



ఏటూర్‌నాగారం,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్ సంజీవ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలు చేస్తున్నారని ,పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, రెవెన్యూ సిబ్బంది టీఆర్ఎస్ నాయకులు, కార్యర్తలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు ప్రారంభించిన సర్పంచ్ రామ్మూర్తి



ఏటూర్‌నాగారం,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: స్థానిక ఓం కార్ వీధిలో సీసీ రోడ్డును శుక్రవారం సర్పంచ్ ఈసం రామ్మూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ ఈజీఎస్ నిధులు రూ. 110 కోట్లు జెడ్పి చైర్మన్ కుసుమ జగదీశ్ మరియు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌ల సహకారంతో ఇట్టి నిధులు మంజూరయ్యాయని, గ్రామంలోని వివిధ రోడ్లకు ఇట్టి నిధులు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నూతి కృష్ణమూర్తి, ముక్కెర లాలయ్య, పర్వతాల అశోక్, అబ్దుల్లా, ఫిరాజ్, ఖయూమ్, అశ్విని ప్రమోద్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అటు కుక్కలు... ఇటు కోతులు..

### ఎటువైపు దాడిచేస్తాయోనని భయాందోళనలో ప్రజలు

### నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను వేడుకుంటున్న ప్రజలు





**మహబూబాబాద్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రోజు రోజుకు కుక్కలు, కోతుల బెడద ఎక్కువవుతుంది. ఎటువైపు నుండి దాడిచేస్తాయో అని ప్రజలు బిక్కుబిక్కుమంటు జీవనం సాగిస్తున్నారు. మానుకోట ప్రధాన రహదారులపై కుక్కలు ప్రయాణికులకు అడ్డంగా ఊంటు వాహనదారులు అనునిత్యం ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతినిత్యం రహదారులపై చిరువ్యాపారులు, ప్రయాణికులు వచ్చిపోయే రోడ్డు మార్గంలో రోడ్లపై కుక్కలు,కోతులు ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఇటీవలే రాష్ట్ర రాజదానిలో సైతం ఒ బాలుడిని కుక్కలు పిక్కుతిన్న ఘటన అనందరికి తెలిసిందే. ఇదేకాక మొన్నటికిమొన్న జిల్లాలోని కురవిమండలం మోద్గులగూడెం గ్రామంలో నిద్రిస్తున్న ఒ చిన్నారని కాలి బ్రొటనవేలిని కోతి పిక్కు తిన్నది. ఈ సంఘటనలతో రాష్ట్రంలోని ప్రజలు ఒక్కసారిగి ఉలిక్కిపడ్డారు. మున్సిపాలిటి పరిధిలో, మండలంలోని ఆయా గ్రామాలలో ఇదే తంతు రోజు జరుగుతుంది. జిల్లా ఏరియా ఆసుపత్రిలో రోజుకు కోతులు, కుక్కలు బారిన పడిన బాధితులు సుమారుగా 30నుండి 50కేసులు నమోదు అవుతున్నాయని వైద్యాధికారి తెలిపారు. రానున్నది వేసవికావడంతో కుక్కలు మరింత ప్రమాధకరంగా మారనున్నాయి. తిండి,నీళ్లు దోరుకకపోవడంతో చాలా దూకుడుగా ఉంటాయని, వీటికి డిహైడ్రేషన్ వల్ల ఎక్కువమందిని కరిచే అవకాశం ఉందని నిపుణులు తెలుపుతున్నారు. వీదికుక్కలతోపాటు పెంపుడు కుక్కలతో కూడా ప్రమాధకరమేనని, వేసవిలో వీలైనంతవరకు కుక్కలకు దూరంగా ఉండాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. ఇంతా జరుగుతున్నా అధికారులు మాత్రం చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. నానాటికి పెరిగిపోతున్న భూ ఆక్రమణలతో అటవిప్రాంతం అంతరించిపోతుందని, దీంతో కోతులు జనావాసాలకు వస్తున్నాయని, ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు చొరవచూపి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# నేరాల నియంత్రణపై దృష్టిసారించాలి

### జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్

**మహబూబాబాద్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:**



నేరాల నియంత్రణపై దృష్టిసారించాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. శుక్రవారం టౌన్‌పోలీస్‌స్టేషన్‌లో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పెండింగ్ కేసులను తగ్గించేందుకు అధికారులు సమర్ధవంతంగా పనిచేయాలని అన్నారు. జిల్లాలో నేరాల నియంత్రణ గ్రేవ్,నాన్‌గ్రేవ్ కేసులు, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు సమర్ధవంతంగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా నిఘా వ్యవస్థకు ప్రధాన సంపత్తిగా మారిన సీసీ టివిల భద్రతా ప్రమాణాలు పెరుగుతున్న క్రమంలో సీసీ కెమోరాల ఏర్పాటును మరింత ప్రొత్సహించే విధంగా పోలీస్ అధికారలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా మహిళల భద్రతకు మరింత భత్రల కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన స్వతహాగా సేవలు అందించాలని, జిల్లాలో శాంతి భద్రత పరీరక్షణలో రాజీలేకుండా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఏడాదికి ఒకసారి పూర్తి హెల్త్‌చెకప్ చేయించుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో మానుకోట ఇంచార్జ్ డిఎస్పీ రమణబాబు, తొర్రూరు డిఎస్పి రఘు, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ ఫణిదర్, డిసిఆర్‌బి సిఐ బాలాజీ, వరప్రసాద్, ఐటిసెల్ ఇన్‌స్పెక్టర్ రవిరాజ్,జిల్లా పరిధిలోని సిఐలు,ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ అంతా డంబాచారం

### పేరుకే 49 కోట్లు అందులో 35 కోట్లు పాతవే

### అంచనా 9 కోట్లు వచ్చేది. 3 కోట్ల 69లక్షలే

**నర్సంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

మున్సిపాలిటీ బడ్జెట్ అంతా నామ మాత్రమే పేరుకు 49 కోట్లు అందులో పాతవే 35 కోట్లని అంచనా తొమ్మిది కోట్లు అయితే మూడు కోట్ల 69 లక్షలు నికరమని నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ సమీవేశం అనంతరం కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ బడ్జెట్ అంతా డంబాచారమని అంచనా బడ్జెట్ తొమ్మిది కోట్లు అయితే టీయూఎఫ్ఐడీఎస్ 2019 సంవత్సరంకు చెందిన 35 కోట్లు కలిపి మరికొంత మిగులు బడ్జెట్‌తో మొత్తం 49 కోట్లుగా చిత్రీకరించి బడ్జెట్ లెక్కలు చూపించారని, బడ్జెట్ గత సంవత్సరం 2022-23, 8 కోట్ల రూపాయలు బడ్జెట్ చూపిస్తే అందులో ఖర్చు చేసింది. వాస్తవికమైన బడ్జెట్ మూడున్నర కోట్టేనని జీతాలకే నాలుగున్నర కోట్లు ప్రతి సంవత్సరం చెల్లించాల్సి ఉంటుందని అందులో మిగులు గాని అభివృద్ధి గానీ అనా పైస లేదని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా కేవలం 15 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. అందులో లెక్కలు కూరగా కేవలం 9.30 కోట్లకు మాత్రమే చూపించారని అన్నారు 9 కోట్లు చూపించారే తప్ప వాస్తవికంగా ఉన్నదేమీ



లేదని అన్నారు. ఈ మధ్యకాలంలో నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి తెచ్చామని చెప్పుకునే 44 జీవో ఎస్‌డీఎఫ్ నిధుల విషయమై మున్సిపాలిటీ చైర్ పర్సన్, కమీషనర్, అదనపు కలెక్టర్లను ఫ్లోర్ లాడర్ వేముల సాంబయ్యగౌడ్ ప్రశ్నించగా కమీషనర్ బదిలీస్తు ఆ నిధులు టీయూఎఫ్ఐడీసీ నుండి బదలాయించినవేనని ఈ నిధులు మున్సిపాలిటీకి చెందినవేనని అన్నారు. ఈ సందర్భంగా సాంబయ్యగౌడ్ కమ్యూనిటీ భవనాలు తక్షణమే నిర్మించాలని కమీషనర్‌ని కోరానన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి వరమ్మ తోట గ్రీన్లాండ్ విషయం తీసుకెళ్తూ అన్యాక్రాంతమవుతున్న గ్రీన్లాండ్లకు చుట్టూ కాంపౌండ్ గోడలు నిర్మించాలని, మొదటి పట్టణ ప్రగతిలో సూచించిన ఓపెన్ జిమ్ములు, అదనపు అంగన్వాడి కేంద్రాలు, ఏర్పాటు చేయాలని, కలెక్టర్‌ను కోరడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, ఎలకంటి విజయకుమార్, ముకల వినోద సాంబయ్య, పెండెం లక్ష్మీరామానంద్, అంజలి, అశోక్‌లు పాల్గొన్నారు.

# భూనిర్వాసితులు చిందించిన రక్తం బిజెపిని గెలిపిస్తుంది

### హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్



**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 24:**

గౌరవెల్లి భూనిర్వాసితులు చిందించిన రక్తమే బిజెపిని గెలిపిస్తుందని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజెందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ముల్కనూర్ గ్రామంలో మండల అధ్యక్షుడు పైడిపెల్లి పృధ్వీరాజ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన శక్తి కేంద్రం మీటింగ్‌కు ఎమ్మెల్యే ముఖ్య అతిదిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం మండలంలోని కన్నారం ఎంపిటిసి బుచ్చమ్మ, గన్నారం ఉపసర్పంచ్ వివిధ గ్రామాల మహిళలు బిజెపిలో చేరిన వారిని కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ శాసన సభలో ప్రవేశ పెట్టిన సమస్యలపై పరిష్కారం చేయడానికి కెసిఆర్‌కు ధమ్మూ ధైర్యం లేదని అన్నారు. హుస్నాబాద్ నియోజవర్గంలో కాషాయం జెండా ఎగుర వేయాలని పార్టీ శ్రేణులు ఐకమత్యంతో అధికార పార్టీపై పోరాటం చేమాలని అన్నారు. నియోజవర్గం అభివృద్ధిపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని స్థానికి ఎమ్మెల్యే మండలానికి ఇద్దరు అనుచరులను పెట్టుకుని భూకబ్జాలకు పాల్పడుతున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి చాడ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, ఊసకోయిల ప్రకాశ్, ఊసకోయిల కిషన్, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు అంభీర్ కవిత, సదానందం, శ్యాం పాల్గొన్నారు.

# కీచక ఉపాధ్యాయునికి దేహశుద్ధి

### పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు

### ఉపాధ్యాయులను తొలగించిన అధికారులు



**మరిపెడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:**

తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో నమ్మకంతో పాఠశాలల్లో ఉపాధ్యాయులను తల్లిదండ్రులుగా భావించి పంపిస్తారు. అయితే కొంతమంది కీచక ఉపాధ్యాయులు తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ముచేస్తూ సభ్యసమాజం సిగ్గుపడేవిధంగా ఉపాధ్యాయుల ప్రవర్తన పాఠశాలల్లో, కళాశాలల్లో జరుగుతున్నాయి. ఇలాంటి సంఘటనే శుక్రవారం మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని సెయింట్ అగస్టిన్ అనే ఒ ప్రైవేట్ పాఠశాలలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. పాఠశాలలో ఎనమిదో తరగతి నుండి పదొవ తరగతి చదువుతున్న కొంతమంది విద్యార్థినులకు వాచ్‌మెన్ మొదలుగకొని బస్ డ్రైవర్, పాఠశాలలో పనిచేస్తున్న కొంతమంది ఉపాధ్యాయులు గత పది రోజుల నుండి వివిధ రకాల వేధింపులకు గురిచేస్తున్నారు. ఈ విషయాన్ని విద్యార్థినులు పలుమార్లు పాఠశాల ప్రిన్సిపల్‌కు విన్నవించుకున్నా ఎలాంటి ఫలితం లేదు. అయితే తల్లిదండ్రులకు చెప్పడంతో వారు పాఠశాలకు చేరుకున్న విద్యార్థినుల తల్లిదండ్రులు వాచ్‌మెన్ శ్రీనివాస్, బస్ డ్రైవర్ బిచ్చ, పిఈటి రాంబాబు, గణిత ఉపాధ్యాయుడు రవి, హింది ఉపాధ్యాయుడు ఖాదీర్‌లను పాఠశాల నుండి దేహశుద్ది చేస్తూ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఈ సంఘటనపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఝాన్సీ తెలిపారు.

**-పాఠశాల ఘనటపై స్పందించిన విద్యాశాఖ:**

మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని సెయింట్ అగస్టిన్ ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థినులను పాఠశాలలో పనిచేస్తున్న వాచ్‌మెన్‌తోపాటు బస్సుడ్రైవర్, ఉపాధ్యాయులను తల్లిదండ్రులే దేహశుద్ధి చేసిన సంఘటనపై స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు పూర్తి వివరాలను సేకరించి బాధ్యులైన ఐదుగురిని విదుల నుండి తొలగించారు. పూర్తి విచారణ అనంతరం పాఠశాలపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.


# పేదల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

### వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్

### ముల్కలగూడెంలో సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

**ఐనవోలు,ఫిబ్రవరి24,ప్రభాతవార్త**

పేదల ఆరోగ్యమే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు.శుక్రవారం మండలంలోని ముల్కలగూడెం గ్రామానికి చెందిన నాయిని శ్రీనివాస్‌కు రూ.39వేలు,బండి రాకేష్‌కు రూ.60వేలు సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలా మారిందన్నారు. కార్యక్రమంలో దర్గా సొసైటీ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి శంకర్‌రెడ్డి, మండల కో-ఆప్షన్‌మెంబర్ గుంషావలీ,ఎంపీటీసీ మెరుగు రాజేందర్, కొత్తూరి కల్పన మధుకర్,మండల రైతు సంఘం అధ్యక్షులు రాఘవులు, సొసైటీ డైరెక్టర్ భూపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మణ ,మాజీ ఎంపీటీసీ రామిండ్ల స్వప , జక్కుల రాజు, శ్రీరామోజు సతీష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రింటర్స్ డే వేడుకల్లో తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని




ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:
జాన్ గూటన్ బర్గ్ జన్మదినం ప్రింటర్స్ డే సందర్భంగా వరంగల్ సిటీ ప్రింటర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన డే వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిటీ ప్రింటర్స్ అసోసియేషన్ వారు ఈ వేడుకలకు నన్ను ఆహ్వానించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతై వారికి అన్ని విధాలుగా అండదండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బాలిన సురేష్, గందె కల్పన, నవీన్, చింతాకుల అనిల్, రాష్ట్ర నాయకులు చింతాకుల సునీల్, టి.రమేష్‌బాబు, డిఎస్ టెంపుల్ ఆలయ చైర్మన్ ఎలకంటి సతీష్, కూచన క్రాంతికుమార్, కూచన రమేష్, ప్రింటర్స్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్‌జీవోస్, టిజివో ఉధ్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

### రాష్ట్ర అధ్యక్షులు మామిండ్ల రాజేందర్



వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 24:
తెలంగాణ రాష్ట్రంలోని టిఎన్‌జీవోస్, టిజివో ఉధ్యోగుల సమస్యల పరిష్కారానికి యూనియన్ కట్టుబడి ఉందని టిఎన్‌జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మామిండ్ల రాజేందర్ అన్నారు. శుక్రవారం టిజివో, టిఎన్‌జీవోస్ ఆద్వర్యంలో ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక క్రీడల శాఖ మంత్రి వర్యులు శ్రీనివాస్ గౌడ్, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్‌లను కలిసి టిఎన్‌జీవోస్, టిజివో యూనియన్ సభ్యుల సమస్యల పరిష్కారానకి వారితో చర్చించినట్లు తెలిపారు. సమస్యలు విన్న మంత్రి వర్యులు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని ముఖ్య మంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెల్తామని హామీ ఇచ్చినట్లు వివిరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్, టిజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, టిఎన్‌జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గజ్జెల రామ్ కిషన్, టిజివో వరంగల్ జిల్లా అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి, టిజివో జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, కేంద్ర సంఘం సహాధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యాక్షులు మురళీధర్ రెడ్డి, గద్దల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 26న కామన్ ఎంట్రాన్స్‌కు స్వాగతం

### సాంఘీక సంక్షేమ శాఖ రీజనల్ అధికారి ఎస్.విధ్యారాణి

వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 24:



తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల సైనిక్ స్కూల్ కళాశాలకు సంబంధించిన ఎంట్రాన్స్ పరీక్షలకు హాజరయ్యే 6వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విధ్యార్ధిని విధ్యార్థులు ఈ నెల 26న ఆన్‌లైన్‌లో తీసుకున్న హాల్‌టికెట్‌తో సంభందిత సెంటర్లకు గంట ముందే హాజరు కావాలని సాంఘీక సంక్షేమ శాఖ రీజనల్ అధికారి ఎస్.విధ్యారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సెంటర్‌కు హాజరయ్యే 6వ తరగతి విధ్యార్థులు 10గంటల నుండి 12:30వరకు ఇంటర్మీడియట్ విధ్యార్థులు 10 నుండి 1గంట వరకు వరంగల్ రీజియన్ లోని సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (జి) మడికొండ నందు, వరంగల్ రీజియన్ లోని సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బి) వర్ధన్నపేట నందు, వరంగల్ రీజియన్ లోని సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బి) జాకారం నందు పరీక్షా నిర్వహించ బడునని లెలిపారు. ఎలాంటి సమాచారం కావాలన్నా హాల్ టికెట్‌పై ఉన్న కాంటాక్ట్ నంబర్‌కు కాల్ చేసి సహాయం పొందాలని సూచాంచారు.

## ఎబివిపి ఆధ్వర్యంలో సైఫ్ ధిష్టిబొమ్మ దహనం




మామునూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 24:
అఖిల బారతీయ విధ్యార్థి పరిషత్ టెక్నికల్ సేల్ ఆధ్వర్యంలో మెడికో విధ్యార్థిణి ప్రీతి ఆత్మహత్య యత్నానికి కారణమైన సైఫ్‌ను వెంటనే ఉరి తీయాలని ఎబివిపి బొల్లికుంట విధ్యార్థి సంఘం అధ్యక్షతన దిష్ఠిబొమ్మ దహనం చేశారు. ఆ సంధర్భంగా విధార్థి నాయకులు మాట్లాడుతూ ఒక ఎస్టీ విధ్యార్థినిపై పలు మార్లు వేధింపులకు గురి చేసిన సైఫ్ జీవించే హక్కులేదని అన్నారు. కాకతీయ మెడికల్ కళాశాల ప్రన్సిపాల్‌కు, హెచ్‌వొడికి పోలీసులకు పిర్యాదు చేసినా ఎవరూ పట్టించు కోక పోయేసరికి ఈ ఘటన జరిగిందని అన్నారు. బంగారు తెలంగాణలో మహిళలకు అమ్మాయిలకు భద్రత కరువైందని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు. ఇప్పటికైనా నిందుతున్ని కఠినంగా శిక్షించాలని నామ మాత్రపు కేసులు పెట్టి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తే రాష్ట్ర స్థాయిలో విధ్యార్థి సంఘాలను కలుపుకుని ఆంధోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విభాగ్ టెక్నికల్‌సేల్ కన్వీనర్ మారోజు యశ్వంత్, నాగరాజు, మణిసాయి, సాయరాం, తదితరులు పాల్టొన్నారు.

## సఖి వన్ స్టాఫ్ సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం




ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 24:
మండల కేంద్రంలోని భాహుపేట సమీపంలో ఉన్న బిసి రెసిడెన్సియల్ పాఠశాలలో విధ్యార్థులకు సఖి వన్ స్టాఫ్ సెంటర్ ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి మాట్లాడుతూ చైల్డ్ రైట్స్, విధ్యా విధానం చట్టాలపై అవగాహన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని సూచించారు. గృహ హింస, లైంగిక, ర్యాగింగ్, కార్యాలయాల్లో పనిచేసే చోట వేధింపుల విషయంలో చట్టాలను తెలుసుకుని ఉండాలని అన్నారు. మహిళలకు అమ్మాయిలకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా సఖి సంటర్ సంస్థ ఇరువై నాలుగు గంటలు సహాయ సహాకారాలు అందిస్తుందని అన్నారు. అవసరం ఉన్న వారు టోల్‌ఫ్రీ నంబర్181 లేదా 08702452112 అనే ఫోన్‌లకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సఖి వర్కర్ హరిత, పాఠశాల విధ్యార్థులు విధ్యార్థినిలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌సెంటర్‌లలో వైద్యులుండాలి

### జిల్లా వైద్యాధికారి హరిష్‌రాజ్

మహబూబాబాద్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:
మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో బిఎఎంఎస్, ఎంఎల్‌హెచ్‌పి ట్రైనింగ్‌ను శుక్రవారం ప్రారంభించడం జరిగిందని జిల్లా వైద్యాదికారి హరిష్‌రాజ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో డాక్టర్‌లు అందరు కూడా సబ్‌సెంటర్‌లో కమ్యునికెబుల్ డిసిజెస్, నాన్ కమ్యునికెబుల్ డిసిజెస్ మెంటల్ ఇల్లేస్, డెంటల్ కేర్ జిరియాటిక్‌కేర్, ఐకేర్, ఈఎన్‌టికేర్ వ్యాదుల గురించి ముదున్నర నెలలో శిక్షణతోపాటు ప్రాక్టికల్ ట్రైనింగ్, ఇందిరాగాంధీ ఒపెన్ యూనివర్సిటి కరికులం ద్వారా శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. శిక్షణ అయిన తర్వాత పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ యొక్క శిక్షణ డాక్టర్ అంబరీష, డిప్యూటిడియంహెచ్‌వో ఆధ్వర్యంలో నిర్వహించడునని తెలిపారు. వైద్యులందరికి నాణ్యతా ప్రమాణాలు పెరుగడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమలో వైద్యులు సుధీర్,డిపివో రుక్మద్దిన్,ఐసి డిప్యూటి డెమో కేవి రాజు, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







## సీతారామ కళ్యాణ మహోత్సవంలో బిజెపి నాయకులు



హసన్‌పర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 24:
మండల కేంద్రంలోని ఆర్టీసి కాలనీలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న శ్రీ సీతారామ చంద్రస్వామి విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమంలో బాగంగా చివరి రోజున ఘనంగా పూజా కార్యక్రమాలు మంత్రోత్సవాల నడుమ పూజలు హోమాలు నిర్వహించారు. ఈ వేడుకలకు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేశ్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ముఖ్య అతిదులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు రామ చంద్రారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, డివిజన్ అధ్యక్షులు మేకల హరిశంకర్, బిజెవైఎం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్యాం, డివిజన్ ప్రదాన కార్యదర్శి మట్టల సుమన్, సీనియర్ నాయకులు ఉప్పుల సంతోష్, కుంబాకార సాయి, వెలగడ తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బొమ్మ శ్రీరాం



ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 24:
మండల కేంద్రంలో జరిగిన ఆత్మీయ బంధువు వివాహానికి హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి నాయకులు బొమ్మ శ్రీరాం చక్రవర్తి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా మండలంలోని గొడిశాల వినయ్ గౌడ్ పెళ్లికి ఆయన నియోజకవర్గ నాయకులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలకు హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి నాయకులు ముస్క వెంకటేశ్, వెంకట రమణ, మండల పార్టీ ఉపాధ్యాక్షుడు పల్లెపాటి మధుకర్, పెరుగు మధు, శ్రావణ్, డా.మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఆర్ధిక సామాజిక అభివృద్ధితోనే సాధికారత

### వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్

వర్ధన్నపేట(ఐనవోలు),ఫిబ్రవరి24,ప్రభాతవార్త
కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ఆర్ధికంగా సామాజికంగా అభివృద్ధి సాధించినప్పుడే మహిళ సాధికారతకు సార్ధకతమౌతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు.శుక్రవారం మండలంలోని ఇల్లంద గ్రామంలో నర మ్రదా గ్రామైక్య సంఘంలోని శ్రీగణపతి స్వయం సహాయక సంఘం సభ్యురాలు జనగాం మౌనిక రూ.5లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన క్లాత్ స్టోర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అరూరి రమేష్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి రాయితీలు ఇచ్చి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జడ్పీటీసి మార్గం బిక్షపతి,పిఏసిఎస్ చైర్మన్ రాజేష్‌కన్నా,ఆత్మ చైర్మన్ గోపాలరావు, సర్పంచ్‌లు సుంకరి సాంబయ్య, గుజ్జ సంపత్‌రెడ్డి, ఉప సర్పంచ్ రాజకుమార్, ఎంపీటీసీలు గుడిశాల శ్రీనివాస్, జ్యోతి రమేష్, పాషా, మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి, ఏపీఎం వేణు, సీసీ గోలి కొమురయ్య, వివిధ శాఖల అధికారులు,వార్డు సభ్యులు, వివో అధ్యక్ష కార్యదర్శులు తుల శ్రావణి,రజిత,సరిత,మహిళా సంఘాల లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి

**- ర్రాష ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మున్సిపల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి కంటివెలుగు, పట్టణ ప్రాంతాలలో రెండుపడక గదుల నిర్మాణం 58,59,76 ప్రభుత్వ జీవోల ప్రకారం చేయాల్సిన క్రమబద్ధీకరణ, పోడుభూములు, ఆయిల్‌ఫామ్ సాగుపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా శాంతికుమారి మాట్లాడుతూ పట్టాలు లేకుండా ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములు, ఆబాది గ్రామకంఠం, శిఖం, వక్ఫ్, దేవాదాయ భూముల మొదలగు వివరాలను ప్రొఫార్మ 1 ప్రకారం సేకరించామని, సదరు భూమి క్రమబద్ధీకరణ చేసేందుకు గల అవకాశం, ప్రాతిపదిక అనుసరించాల్సిన విధానంపై నివేదిక తయారు చేయాలని కలెక్టర్లకు సీఎస్ సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 58, 59ప్రకారం ప్రభుత్వ భూములు, గ్రామకంఠం, ఆబాది మొదలగు కారణాల వల్లహోల్డ్‌లో పెట్టిన దరఖాస్తులు మరోసారి పరిశీలించాలని, ప్రొఫార్మా 1ప్రకారం సేకరించిన సమాచారం సదరు దరఖాస్తులను సరిచూసుకొని నిర్ణయం తీసుకోవాలని సీఎస్ తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన క్వాలిటీ కంట్రోల్ బృందాలు విస్తృతంగా కంటివెలుగు శిబిరాలను పర్యటించి నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వేసవి దృష్ట్యా క్యాంపుల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. డబుల్‌బెడ్‌రూం ఇండ్లకోసం జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకుని త్వరితగతిన లబ్ధిదారులను ఎంపికచేసి వివరాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, ఈప్రక్రియ వారం, పదిరోజుల్లో పూర్తి చేయాలని సీఎస్ అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 58ప్రకారం అర్హత సాధించిన దరఖాస్తుల పట్టా సర్టిఫికెట్‌లను సిద్ధం చేశామని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులు సమయం తీసుకుని వెంటనే పంపిణీకి ఏర్పాట్లు చేయాలని సీఎస్ ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 76క్రింద అధికారులు పెండింగ్ దరఖాస్తుల స్క్రూటినీ మూడురోజుల్లో పూర్తి చేయాలని, త్వరితగతిన రుసుము వసూలు చేసి మార్చి 20నాటికి పట్టాల పంపిణీ పూర్తిచేయాలని తెలిపారు. పోడు భూముల పంపిణీకి సంబంధించి జిల్లాస్థాయి కమిటీ వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, జిల్లాలో ఆమోదించిన పోడుపట్టా వివరాలను డౌన్‌లోడ్ చేసి ఒకసారి సరిచూసుకొని పట్టాపాసుపుస్తకాలు ముద్రణ చేయాలని సూచించారు. ఆయిల్‌ఫామ్‌సాగు కింద ఏర్పాటు చేసుకున్న లక్ష్యాలనుమార్చిలోగా పూర్తిచేయాలని, జిల్లాలో ఎంపిక చేసిన భూములలో వెంటనే ఆయిల్‌ఫామ్ మొక్కలు నాటాలని, సంబంధిత భూముల డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని తెలిపారు. తెలంగాణకు హరితహారం కింద వచ్చే సీజన్‌లో నాటే మొక్కలు స్థానికంగా నర్సరీ నుంచి సిద్ధం చేసుకోవాలని, దీనికి సంబంధించిన అవసరమైన కార్యాచరణ అమలు చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ వచ్చే హరితహారం నాటికి నర్సరీలు సిద్ధంగా ఉంచుకున్నామని, వాటరింగ్ తదితర అన్ని కార్యక్రమాలు క్రమంతప్పకుండా నిర్వహించడం జరుగుతుందని, మొక్కల సంరక్షణలో జిల్లా 95శాతం ముందంజలో ఉందని తెలిపారు. వీడియోకాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, ఈఈ హౌసింగ్ దామోదర్‌రెడ్డి, డీఏవో వినోద్‌కుమార్, డీహెచోఓ కెఆర్.లత, ఉప వైద్యాధికారి డాక్టర్‌సుధీర్‌కుమార్, కంటివెలుగు ప్రోగ్రాం అధికారి డాక్టర్ భాస్కర్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# డీసీసీబీలో డిపాజిట్ చేయడం వల్ల అధిక వడ్డీ



**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :**
డీసీసీబీ బ్యాంకులో డిపాజిట్ చేయడం వల్ల అధిక వడ్డీ వస్తుందని బ్యాంక్ నోడల్ ఆఫీసర్ కోటేశ్వర్, బ్యాంక్ మేనేజర్ మహబూబీ తెలిపారు. శుక్రవారం మండలంలోని సముద్రాల, స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా డిపాజిట్లపై వడ్డీ అర్హులైన వారికి రుణాలు ఇవ్వడంపై కళాజాత బృందంతో అవగాహన కల్పించారు. బ్యాంకులో కొత్తగా ప్రవేశపెట్టిన రుద్రాంబ డిపాజిట్ పథకంలో భాగంగా 499రోజుల పాటు డిపాజిట్‌పై ఏడుశాతం వడ్డీ లభిస్తుందని తెలిపారు. రైతులకోసం ట్రాక్టర్లు, పౌల్ట్రీ, హార్టికల్చరన, మహిళాసంఘాలు, కర్షక మిత్ర, విదేశీ కూడా రుణాలు అందిస్తున్నట్లు వారు తెలిపారు. రాష్ట్రంలోని 9సహకార బ్యాంకులలో తమ బ్యాంకు గత మార్చి 31కు మూడో స్థానానికి చేరుకుందన్నారు. రుణాలు సకాలంలో కిస్తీలు చెల్లించి సహకరించడం వల్ల సిబిల్ స్కోర్ తగ్గకుండా ఉంటుందన్నారు. అనంతరం బెస్ట్ కస్టమర్లను సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ చింత ఎల్లయ్య, సీఈవో ముగ్దుంఅలీ, కళాజాత బృందం సుధాకర్, సాగరన, రైతులు పాల్గొన్నారు.

# సాగునీరు అందించండి సారూ..

**- నీరు అందక ఎండిపోతున్న పంటలు - ఆందోళనలో తానేదార్‌పల్లి రైతులు**



**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి24ప్రభాతవార్త :**
సాగునీరు అందుతుంది కదా అని ఎంతో ఆశతో యాసంగి వరిపంట వేసుకోవడం జరిగిందని, పొట్టదశలో ఉన్నసమయంలో సాగునీరు అందక పంట ఎండిపోతుందని మండలంలోని తానేదార్‌పల్లి, విశ్వనాథపురం, నమిలిగొండ గ్రామ రైతులు ఆవేదన చెందుతున్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ దేవాదుల కాలువ ద్వారా తీగారం వెళ్లే పిల్లకాలువ కింద విశ్వనాథపురం, తానేదార్‌పల్లి, నమిలిగొండ గ్రామాలకు చెందిన రైతులు దాదాపు 150ఎకరాల్లో వరిసాగుచేయడం జరిగిందని రైతులు తెలిపారు. కేవలం రెండునెలలు మాత్రమే సాగునీరు అందించి దాదాపు 15రోజుల నుంచి సాగునీరు అందడం లేదని పేర్కొన్నారు. అప్పులుచేసి పంటకు పెట్టుబడి పెట్టడం జరిగిందని, తీరా పొట్టదశకు వచ్చేసమయంలో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని వాపోయారు. ప్రస్తుత సమయంలో కేవలం 20రోజులు సాగునీరు అందిస్తే తమ పంటలకు ఎటువంటి నష్టం ఉండదని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని రైతులు వేడుకుంటున్నారు. లేనిపక్షంలో తమ బతుకులు రోడ్డున పడతాయని రైతులు కొలిపాక కొమురయ్య, మంతెన ఇంద్రా రెడినడ, ఎర్ర మల్లారెడ్డి, మంద యాదయ్య, మంతెన హరీష్, మంతెన లక్ష్మారెడ్డి తమ బాధను వ్యక్తంచేశారు.

**- త్వరలో సాగునీరు అందుతుంది..:**
ధర్మసాగర్ రిజర్వాయర్‌కు సాగునీరు అందించే పైపులు ధ్వంసం కావడంతో ఆ రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండలేదని అక్కడ నిండితే స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్‌కు సాగునీరు అందుతాయని ఇరిగేసన్ ఏఈ యాసర్ పేర్కొన్నారు. పైపులు మరమ్మతులు జరిగాయని ధర్మసాగర్ రిజర్వాయర్‌కు నీళ్లు వస్తున్నాయని త్వరలో స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్ నుంచి తీగారం గ్రామం వరకు సాగునీరు అందిస్తామని రైతులు ఆందోళన చెందవద్దని యాసర్ తెలిపారు.

జనగామ వార్త

## తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

**- మాజీ ఎంపీ బూరనర్సయ్యగౌడ్**



**బచ్చన్నపేట, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంను అనేక త్యాగాలతో ప్రజలు సాధించుకుంటే కేసీఆర్‌బంగారు తెలంగాణ చేస్తానని తమ కుటుంబమే తెలంగాణ కోట్ల సంపద దోచుకుని బాగుపడ్డారని మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం మండలంలోని కట్కూరు గ్రామంలో ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు పెద్దదిక్కుగా నిలుస్తారని రెండుసార్లు గెలిపిస్తే ప్రజాధనం దోచుకోవడమే ధ్యేయంగా నియంత పాలన కొనసాగిస్తున్నారన్నారు. రైతుబంధు ద్వారా కేవలం బాగుపడింది పది ఎకరాలకు పైన గల భూస్వాములేనన్నారు. రైతుబంధుపేరిట 65కోట్లు కేటాయిస్తే అందులో పేదలకు దక్కింది 25వేల కోట్లు మాత్రమేనని మిగతా రూపాయలన్ని టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, భూస్వాములకే పరిమితమయ్యాయన్నారు. చారాణ చూపించి బారాణ దోచుకోవడమే కేసీఆర్ లక్ష్యం అని విమర్శించారు. గతంలో గ్రామపంచాయతీలకు రిజిస్ట్రేషన్ ఫీజులు ఆదాయం ఆ గ్రామపంచాయతీకి చెందేలా ఎస్‌టీవోలో పడేదని, ప్రస్తుతం కేసీఆర్ వచ్చాక రిజిస్ట్రేషన్ ఆదాయం నేరుగా కేసీఆర్ ఖాతాలోనే పడేవిధంగా చేసుకున్నారన్నారు. అన్నివిధాల కేసీఆర్‌కుటుంబం దోచుకుంటుందని, ఓటు అనే ఆయుధంతో రాష్ట్రంలోని కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం పాడాలని సూచించారు. దేశ ప్రజలకు దేవుడిగా నరేంద్రమోడీ ప్రజలకు నీడనిచ్చే మర్రిచెట్టు అయితే కేసీఆర్ పరికంపచెట్టులా నియంత పాలన కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. మోడీ పాలనలోనే భారతదేశ సైనికులకు పూర్తి స్వేచ్ఛ కల్పించిందని, ఇందుకు ప్రపంచ దేశాలు మోడీ ప్రభుత్వాన్ని గర్విస్తున్నాయన్నారు. అవినీతి లేని పాలనను ప్రజలు కోరుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దశమంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప, మండల అధ్యక్షుడు సద్దిసోమిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, కిసాన్‌మోర్చ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సత్యం, రామయ్య, రెడ్డబోయిన ఆంజనేయులు, గద్దరాజు, నారాయణ, కదునూరి పాండు, మల్లయ్య, శ్రీనివాస్, మధుసూదనప్రెడ్డి, నాగరాజు, పరశురాములు, భాస్కర్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజల వద్దకు ఆర్‌టీసీ సేవలు



**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి24ప్రభాతవార్త :**
మండలంలోని నమిలి గొండ గ్రామంలో సర్పంచ్ డ్యాగల ఉప్పలస్వామి అధ్యక్షతన ప్రజలవద్దకు ఆర్‌టీసీ అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో వరంగల్1 డిపో మేనేజర్ పి.శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ ప్రయాణీకుల సౌకర్యార్థం ఆర్‌టీసీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. ముఖ్యంగా కాలేజీ పిల్లలకు రాయితీతో కూడిన బస్‌పాసులను వికలాంగులకు 50శాతం రాయితీ పాసులు ఇవ్వడంతోపాటు అడ్వాన్స్‌లేకుండా శుభకార్యాలయాలకు బస్సులను ఎంగేజ్‌లకు ఇవ్వడం లాంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్‌టీసీని ప్రనజలు ఆదరించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బస్టాండ్ కంట్రోలర్ ఎం.రఘువీరన, సీఆర్‌సీ ఎం.యాదగిరి, గ్రామస్తులు పాల్గొన్నారు.




## బిజెవైఎం నాయకుని కుటుంబానికి పరామర్శ

*కాటారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*



బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన బూత్ కార్యకర్తల సమ్మేళనంకి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ హాజరైనారు. కార్యక్రమం అనంతరం తిరిగి వరంగల్ వెళ్తూ మార్గమధ్యన కొత్తపల్లిలో బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగె రంజిత్ కుమార్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల రంజిత్ సోదరుడు రవి కుమార్ విద్యుత్ షాక్ ప్రమాదానికి గురి కాగా వెంటనే ఫోన్ ద్వారా స్పందించి, ప్రస్తుతం నేరుగా వారిని కలిసి రవి, రవి కూతురు యోగక్షేమాలు తెలుసుకున్నారు. వారితో పాటు బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి, పెద్దపల్లి, భూపాలపల్లి, నిర్మల్ జిల్లాల ఇంచార్జులు రావుల రాంనాథ్, ఉదయ్ ప్రతాప్, మ్యానం మహేష్, నాయకులు కోమల మహేష్, బండం వసంత రెడ్డి, విజయ రెడ్డి, బిజెవైఎం నాయకులు రామకృష్ణ, మనోజ్, మహేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మొగి పురుగు నివారణకు చర్యలు చేపట్టాలి

**-మండల వ్యవసాయాధికారి కె.సతీష్**

*మహాముత్తారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*



వరి పొలాల్లో ప్రస్తుతం సల్ఫర్ ఇంజూరి, మొగి పురుగు, సూక్ష్మపోషక లోపం లక్షణాలు గమనించాలని మండల వ్యవసాయాధికారి కె.సతీష్ తెలిపారు. సల్ఫర్ ఇంజూరి నివారణకు పొలంలో నీరు పట్టిన తరువాత ఆనీరు పూర్తిగా ఇంకి సన్నని పగుళ్ల వచ్చేవరకు పొలంని ఆరబెట్టి మరల కొత్తగా నీరుపెట్టాలన్నారు. అప్పుడు వేర్లకు గాలి బాగా అందుతుందని తెలిపారు. ఇటువంటి పొలాల్లో 20-20-0-13 ఎరువుకు బదులు 28-28-0 ఎరువును వాడాలన్నారు. అమోనియం ఇలాంటి పొలాల్లో వాడరాదని అన్నారు. మొగి పురుగు నివారణ కోసం కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50యస్‌పి 2గ్రాములు/లీటరు నీటికి లేదా క్లోరాన్ట్రానిలిప్రోల్ 20యస్‌పి 0.4యంఎల్/ లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలన్నారు. పోషకాల లోపం నివారణకు 13-0-45 మరియు ఫార్ములా-4 అనే నీటిలో కరిగే ఎరువులను కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలన్నారు. ప్రతి రైతు తప్పనిసరిగా వానాకాలంలో జీలుగ పంట వేసి నేలలో పచ్చిరొట్ట కలియ దున్ని నేల సారం పెంచుకోవాలని సూచించారు.

## అప్పుల బాధతో యువ రైతు ఆత్మహత్య

*రేగొండ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*

అప్పుల బాధతో యువ రైతు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంగటన రేగొండ మండలంలోని కొడవటంచ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గుండెకారి సంతోష్(35) అనే వ్యక్తి ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం చేస్తూ కోటంచ శివారులో గల 30గుంటల వ్యవసాయ భూమిలో పంట సాగు చేస్తున్నాడు. పంట నష్టం రావడంతో చేసిన అప్పులు తీర్చలేక మనస్తాపంతో ఇంట్లో తులపు గడియ పెట్టుకొని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. సంతోష్ భార్య సునీత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# తెలంగాణలో కాషాయ జెండా ఎగరడం ఖాయం

**-బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు**

**బండి సంజయ్**

*కాటారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*



తెలంగాణలో కాషయ జెండా ఎగుర వేసి రామరాజ్యం తీసుకు రావడం ఖాయమని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. శుక్రవారం కాటారంలో ఏర్పాటు చేసిన బిజెపి బూత్ కమిటీ, కార్యకర్తల సమావేశంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామితో కలిసి బండి సంజయ్ పాల్గొన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు 20రోజుల నుండి ప్రజా చైతన్య యాత్ర చేపట్టగా కాటారం మండలకేంద్రంలో మొదటి విడత ముగింపు కార్యక్రమంలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు. అంతకుముందు కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, బిజెపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎల్జీ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బిజెపి సైరవీల కుటుంబాల పార్టీ కాదని, సామాన్య కార్యకర్తను సైతం అక్కున చేర్చుకొని అందనంత ఎత్తుకు ఎదిగించే పార్టీ అని అన్నారు. కేసిఆర్ లాగా ప్రజలకు మోస పూరిత కల్పనలతో కట్టుకథలు అల్లి మోసం చేయడం బిజెపికి లేదన్నారు. పేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, కానీ రాష్ట్రంలో వాటికి పేర్లు మార్చి తామే చేశామని గొప్పలు చెప్పుకోవడం జరుగుతుందని గుర్తు చేశారు. మంథనిలో హైకోర్టు న్యావాద దంపతులు గట్టు నాగమణి, వామన్‌రావుల హత్య కేసును ప్రభుత్వం మూసివేసేందుకు చూస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం వచ్చాక కేసును రీ ఓపెన్ చేసి హంతకులకు శిక్ష పడేలా చేస్తామన్నారు. ఈసమావేశంలో మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి, వెన్నంపల్లి పాపయ్య, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్‌లు ఉదయ్ ప్రతాప్, రావుల రాంనాథ్, అనిల్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, సత్యపాల్ రెడ్డి, ఆకుల శ్రీధర్, బిజెపి జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, మండల ఇంచార్జ్ బండం వసంత రెడ్డి, బిజెపి జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఉడుముల విజయారెడ్డి, సర్పంచ్ లావణ్య, బిజెపి మండల అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి, పిలుమరి సంపత్, కోయల్కార్ నిరంజన్, మల్కా మోహన్ రావు, శ్రీమాన్ నారాయణ, పోతరవేణి క్రాంతి, ఎడ్ల సదాశివ్, చిలువేరు సతీష్, కొయ్యడ సతీష్, నాంపల్లి రమేష్, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగె రంజిత్ కుమార్, బిజెపి కాటారం మండల ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్ర ప్రసాద్, నాయకులు జాడి లక్ష్మణ్, బిజెపి బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు



*మహాముత్తారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*

మహాముత్తారం మండలకేంద్రంలో శుక్రవారం శ్రీనుబాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి తీపి పంపకాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జాడీ రాజయ్య, పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ ముక్కెర రాజమల్లు గౌడ్, కో-ఆప్షన్ సభ్యుడు నజీర్ ఖాన్, ఉపసర్పంచ్ వేముల మధూకర్, సీనీయర్ నాయకులు రాధారావు పోషయ్య, యువజన నాయకులు శ్రీపతి శ్రీనివాస్, రజాకర్, పంగ సంపత్, బోడ మల్లేష్, పక్కల రాజబాబు, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ పుట్టల వెంకటేష్ పాల్గొన్నారు.

# ప్రయాణం..ప్రాణ సంకటం

**-కూటీ కోసం కోటి తంటాలు**

**-కూలీ నిమిత్తం పరిమితికి మించి ప్రయాణం**

**-ఆదమరిస్తే ప్రాణాలు అదోగతి కావల్సిందే..!**

**-అధికారులు జరా స్పందించి చర్యలు చేపట్టాలి...**

*మల్హర్‌రావు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*



ప్రయాణం..ప్రాణ సంకటంగా మారిన వైనం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలో చోటుచేసుకుంది. ఉపాధి నిమిత్తం కూలీలు ఒప్రాంతం నుండి మల్హర్‌రావు మండలానికి ట్రాలీ వాహనంలో పరిమితికి మించి ఎక్కి వస్తున్నారు. ఆదమరిస్తే మాత్రం ప్రాణాలకు తీరని ముప్పు వాటిల్లే అవకాశం లేకపోలేదు.. మండలంలో నిత్యం కూలీలు చేసే ప్రయాణం ప్రమాదకరంగా ఉంటుంది. మండలంలోని కొయ్యూరు, తాడిచర్ల, ఎడ్లపల్లి, వల్లెంకుంట తదితర గ్రామాల నుంచి మల్లారం, పెద్దతూండ్ల, గాదంపల్లి గ్రామాలకు మిర్చి, పత్తి తీసేందుకు కూలీలు ట్రాలీలు, ఆటోలలో ఉపాధి నిమిత్తం వస్తుంటారు. కాగా ప్రయాణించాల్సిన వాహనంలో పరిమితికి మించి కూలీలను ఎక్కిస్తుండడంతో అత్యంత ప్రమాదకరంగా కూలీలు ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఉంది. అడ్డుఅదుపు లేకుండా వాహనాలు నడిపే వారు అత్యాశతో పరిమితికి మించి మందిని ఎక్కించుకొని నడుపుతున్నారు. ఇలాంటి సంఘటన శుక్రవారం కూలీలు ట్రాలీలో అత్యధికంగా ప్రయాణం చేసే ఫోటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఎదైనా జరుగరాని ప్రమాదం జరిగితే వారి ప్రాణాలకే ముప్పు వాటిల్లే అవకాశం లేకపోలేదు. ఇప్పటికే అక్కడక్కడ ప్రమాదాలు జరిగిన సంఘటనలు లేకపోలేదు. కావున ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలి

భూపాలపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి తమ అవినీతిని నిరూపించుకోవటానికి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌కు బహిరంగ చర్చకు రావాలని టీపీసీసీ సభ్యులు, నియోజక వర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు సవాల్ విసిరారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జిల్లా అద్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి అద్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్థానిక ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి అవినీతి ఆగడాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని, ఈ క్రమంలో కేటిఆర్ సభలో భూ బాదితులు పెరిగిపోతున్నారని అన్నారు. ఇందుకు కేటిఆర్ సభ నిదర్శనమని అన్నారు. పలువురు మహిళలు తమ భూములను ఎంఎల్ఎ అతని అనుచరులు దౌర్జన్యంగా, అన్యాయంగా




ఆక్రమించుకున్నారని తమ గోడు వెళ్లబోసుకున్నారని గుర్తు చేశారు. కేవలం తన ఆస్తులను కాపాడుకోవటం కోసం తల్లిలాంటి కాంగ్రేస్ పార్టీ నుండి టిఆర్ఎస్‌లో చేఇరన దుర్మార్గుడు ఎంఎల్ఎ అని విమర్శించారు. కేటిఆర్‌కు రేవంత్‌రెడ్డిని విమర్శించే హక్కు లేదన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యులు చల్లూరి మదు, పట్టణ అద్యక్షుడు ఇస్లావత్ దేవన్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, నాయకులు వెంపటి భువనచందర్, బట్టు కర్ణాకర్, పిప్పాల రాజేందర్, అంబాల శ్రీనివాస్, రంజిత్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించుకోవాలి

భూపాలపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



ఈనెల 28న జాతీయ సైన్స్ దినోత్సవంను ప్రతి పాఠశాలలో ఘనంగా నిర్వహించుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాశాఖాధికారి ఎన్ రామ్‌కుమార్ కోరారు. ఈ విషయంలో హెచ్ఎం, సైన్స్ ఉపాద్యాయులు శ్రద్ధ తీసుకోవాలని కోరారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు, ఆసక్తికర సైన్స్ అంశాలు ప్రదర్శించటం వంటి పోటీలు నిర్వహించటం జరుగుతుందని అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవంపై నిర్వహించిన కార్యక్రమాలపై సంబంధిత ఫోటోలను, వీడియోలను జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామికి పంపాలని కోరారు.

## జీఎంకు స్టీరింగ్ కమిటీ సభ్యుల పరిచయం

భూపాలపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి ఏరియా స్టీరింగ్ కమిటీ సభ్యులను శుక్రవారం ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావుకు ఆ సంఘం రాష్ట్ర అద్యక్షుడు బి వెంకట్రావ్ పరిచయం చేశారు. ఆఫీస్ ఇంచార్జ్‌గా ఎన్ సదానందం, ప్రెస్ ఇంచార్జ్‌గా గౌరిపతిశర్మ, బత్తుల వెంకటేశ్వర్లు, ఏ గ్రూప్ మెంబర్స్‌గా బడితెల సమ్మయ్య, రత్నం సమ్మిరెడ్డి, సజ్జనపు స్వామి, ఎనగందుల శంకర్‌రెడ్డి, కొమ్మిడి రాజిరెడ్డి, తుమ్మేటి రఘోత్తంరెడ్డి, బి గ్రూప్ ఇంచార్జ్‌గా ఏబూసి ఆగయ్య, మండ సంపత్, చల్ల జక్కిరెడ్డి, మెతుకుపల్లి సమ్మిరెడ్డి, జగతి రావు, ఎం నర్సింగరావులను జీఎంకు పరిచయం చేయటం జరిగింది.




## క్షయ వ్యాధి నిర్మూళనకు శాస్త్రీయ రంగోళీ పోటీలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శాస్త్రీయ రంగోళీ పోటీలను ప్రిన్సిపల్ భద్రయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నేషనల్ సర్వీసెస్ స్కీం యూనిట్స్ 1,2 ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగింది. సోమయ్య క్షయ నివారణ సమన్వయకర్త క్షయ వ్యాధి లక్షణాలు, నిర్ధారణ, నివారణ చర్యలు గురించి వివరించి క్షయ వ్యాధి నిర్మూలనకై విద్యార్థుల చేత క్షయ వ్యాధి నివారణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో.ఆర్డినేటర్స్ వీరన్న, శ్యాంకుమార్, వెంకట్ ఎస్‌టీఎస్, పద్మ, టీబీ హెల్త్ విజిటర్ హాజరయ్యారు.

## డయాలసిస్ పేషంట్‌కు ఆర్థిక సహాయం

భూపాలపల్లిరూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



గత పది సంవత్సరాలుగా రెండు కిడ్నీలు పాడై డయాలసిస్ మీదనే బ్రతుకీడుస్తున్న కౌటం శంకర్‌కు ఆస్ట్రేలియాకు చెందిన తెలంగాణ వాసి నేరుగంటి దుర్గా ప్రసాద్ వైద్య ఖర్చుల నిమిత్తం శంకర్‌కు రూ. 40 వేల ఆర్థిక సహాయంను అందజేశారు. భూపాలపల్లి మండలం కుందూర్‌పల్లి గ్రామానికి చెందిన శంకర్ గత కొంత కాలంగా డయాలసిస్ వ్యాదితో బాధపడుతుండగా స్పందించిన దుర్గా ప్రసాద్ ఆర్థిక సహాయంను డిడబ్ల్యూఓ సామ్యూల్ అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా బాలల సంరక్షణ అధికారి వెంకటస్వామి, సీనియర్ అసిస్టెంట్ భానుకిరణ్, బాలల సంరక్షణ అధికారి రాజకొమురయ్య, మోహినోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైను సన్మానించిన గ్రామీణ వైద్యుల సంఘం

పినపాక, ప్రభాతవార్త :



మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం పోలీసు స్టేషన్‌లో సబ్ ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన నాగూల్ మీరాఖాన్‌ను మండల గ్రామీణ వైద్యుల బృందం బృందం శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల గ్రామీణ వైద్యుల బృందంతో ఎస్సై నాగుల్‌మీరా మాట్లాడుతూ .. గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ వైద్యులు అందించే సేవలు మరువలేనివని అన్నారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కరోనా బాధితులకు సేవలు అందించారని అన్నారు. రోగికి వైద్యం అందించే విషయంలో ఏదైనా సీరియస్‌గా ఉన్నట్లయితే పరిమితిని మించి వైద్యం చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు ఎగ్గాడి శ్రీరామ్, నరసింహారావు, శివశంకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏటిఎం సెంటర్‌ను సెంటర్‌ను ప్రారంభించిన రేగా

పినపాక, ప్రభాతవార్త :

మండల పరిధిలోని జానంపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హిటాచి ఏటిఎం సెంటర్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విఫ్ రేగా కాంతారావుకు నిర్వహకులు ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీఎం సెంటర్‌తో ప్రజలకు మెరుగైన సౌకర్యవంతమైన సేవలు అందించాలని సూచించారు. అనంతరం జానంపేట గ్రామానికి చెందిన పరుగు మందుల వ్యాపారం కన్నెగంటి దుర్గాప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని ఆయనను కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, బిఆర్ఎస్ పాఈర్ట మండల అధ్యక్షులు సతీష్‌రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ పోనుగోటి భద్రయ్య, సహకార సంఘం డైరెక్టర్ పోనుగోటి కామేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు ఎడ్ల కుమార్, బోద ఈశ్వర్, తదితర ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలంలోని సారపాక గాంధీనగర్‌లో నివాసం ఉంటున్న కొప్పుల నాగేశ్వరరావు అనే వ్యక్తి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. అతని పాప 10వ తరగతి ఫైనల్ పరీక్షలకు సిద్ధం అవుతున్న సమయంలో స్కూల్ ఫీజ్ కట్టడానికి ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న బూర్గంపహాడ్ సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ బూర్గంపహాడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్‌లు రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా గత కొన్ని రోజులు క్రితం కూడా కొప్పుల నాగేశ్వరరావుకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే రేగా కాంతారావు దృష్టికి తీసుకుని వెళ్ళి రూ.2,50వేల ఎల్ఓసీని ఇప్పించడం జరిగిందని అన్నారు.

## ముందస్తుగా అరెస్ట్ చేయటం పట్ల ఖండన

భూపాలపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

మంత్రి పర్యటన సందర్భంగా బీజేపి నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయటం పట్ల ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి ఖండించారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి పర్యటన సందర్భంగా కొంత మంది బీజేపీ నాయకులను అరెస్ట్ చేయటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కొత్తగా ఏర్పాటు చేసినట్లు ప్రకటించిన గోరికొత్తపల్లి మండలంను మంత్రి కేటిఆర్ ఎందుకు ప్రస్తావించలేదని అడిగారు. జిల్లాలో పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను ఇప్పటి వరకు కేటాయించకుండా జాప్యం చేయటం వలన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వంకు రానున్న రోజులలో తగిన గుణపాఠం చెబుతారని వెల్లడించారు. ఈ సమావేశంలో నాయకులు రాంచంద్రారెడ్డి, తుమ్మెటి రాంరెడ్డి, రాజయ్య, అశోక్, రాజ్‌కుమార్, తిరుపతి, శ్రీనివాస్, కోరే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రీతి ఆత్మహత్యకు కారణమైనవారిని శిక్షించాలి

మహబూబాబాద్, ప్రభాతవార్త: పేదలకు సేవ చేయాలనే దృక్పథంతో వైద్యవృత్తిలోకి వచ్చిన దారావత్ ప్రీతినాయక్ ఆత్మహత్యకు పాల్పడడానికి కారణమైనవారిన కఠినంగా శిక్షించాలని గిరిజన సామాజిక చైతన్యవేధిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ డిమాండ్‌చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. గత మూడు రోజుల క్రితం వరంగల్ కెఎంసిలో వైద్యవిద్యను అభ్యసిస్తున్న ప్రీతి సీనియర్ వైద్యవిద్యార్థి వేదింపులకు తాళలేక ఆత్మహత్యకు పాల్పడడం చాలా బాధాకరం అన్నారు. తన ఆత్మహత్యకు



కారణమైన సైఫ్‌ను కఠినంగా శిక్షించి ఎస్సీ,ఎస్టీ చట్టం కింద కేసునమోదు చేయాలని కోరారు. ఇంతా జరిగినా నిమ్మకునిరేత్తనట్లు వ్యవహరించిన కెఎంసి ప్రిన్సిపల్, ఎంజిఎం సూపరింటెండెంట్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని, ముందుగానే సంబందిత అధికారులపై చర్యలు తీసుకుంటే ఇలాంటి అనర్థం జరిగిది కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత విద్యార్థి ప్రీతికి మెరుగైన వైద్యం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు దర్మారపు విజయ్, జిల్లా కార్యదర్శి దుడ్డెల రాంమూర్తి, పివైఎల్ జిల్లా కార్యదర్శి పైండ్ల యాకయ్య,డిబిఎస్ఎఫ్ పొలెపాక వెంకన్న, బిఆర్ఎస్ ఎస్టీసెల్ జిల్లా కార్యదర్శి బానోతు హుస్సేన్‌నాయక్, మాలోతు కిషన్‌నాయక్, తెల్లబోయిన ఉపేందర్, వీరన్న పాల్గొన్నారు.

# అథ్లెటిక్ ఎన్నికల్లో రాజకీయం

## ఎమ్మెల్యే, అబ్జర్వర్‌లకు ఫిర్యాదు చేసిన క్రీడాకారులు

మహబూబాబాద్, ,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ ఎన్నికల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయని, ఇట్టి ఎన్నికలు ఏకపక్షంగా నిర్వహించారని జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ మాజీ సహాకార్యదర్శులు చంద్రగిరి శివకుమార్, సభ్యులు రాగం వీరభద్రం, సింధువర్మ, మైల మాధవిలతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ.. ఎన్‌టిఆర్ స్టేడియంలో జరుగాల్సిన ఎన్నికలు రాజకీయ అండదండలతో ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు గౌతమి కళాశాల లో జరుగడం ఎంటని ప్రశ్నించారు. సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొనాల్సిన కార్యక్రమంలో క్రీడలకు సంబంధం లేనటువంటి వ్యక్తులు



పాల్గొని క్రీడల భవిష్యత్తును ప్రశ్నార్ధకం చేశారన్నారు. రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ నుండి అబ్జర్వర్‌గా వచ్చిన కొత్తగూడెం జిల్లాకు చెందిన అథ్లెటిక్ సెక్రటరి మహిధర్ ఎన్నికలలో అక్రమాలకు పాల్పడ్డాడన్నారు. మాజీ అథ్లెటిక్ అసోసియేసన్ కార్యదర్శి బాస నాగమణి, ఆమె భర్త సైడ్ల సుదర్శన్ కుట్రపూరితంగా కమిటీకి తెలియకుండా గుట్టుచాటుగా ఎన్నికలు నిర్వహించుకొని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించడం హేయమైన చర్య అన్నారు. ఈ విషయంపై ప్రశ్నించగా అసభ్య పదజాలంతో దూషించి బేదిరించడం జరిగిందన్నారు. వారి ఎన్నికకు అబ్జర్వర్‌లుగా వచ్చిన కైలాసం



యాదవ్, అనిల్‌లు ఇట్టి ఎన్నికను తిరస్కరించారు. ఇటి విషయంపై నియోజకవర్గ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, అబ్జర్వర్‌లు కైలాస్‌యాదవ్,అనిల్‌లకు పిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇటి విషయంపై విచారణ జరిపి తిరికి సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా వచ్చిన పిఈటిలు, పిఈడిలు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షురాలు పుష్పలీల, అరుణ, జ్యోతి, పుల్‌సింగ్,చాంప్లనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వీరభద్రుని రథోత్సవం

### -పారువేటకు బయలుదేరిన వీరభద్రుడు-కురవి ఆలయంలో పూర్ణాహుతి,బండ్లుతిరుగుట

కురవి, ,ప్రభాతవార్త: మండలకేంద్రంలోని శ్రీభద్రకాళిసమేత వీరభద్రస్వామి ఆలయంలో గురువారం రాత్రి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు, అమ్మవారి రథాన్ని వివిధ రకాల పూలతో అలంకరించి కురవి ఆలయం వద్ద దిష్టిగుమ్మం, వాస్తుపూజ, బలిహరణ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం స్వామివారి, అమ్మవారి ఉత్సవవిగ్రహాలు రథంపైకి వెంచేసి రథ పూజ అనంతరం స్వామివారి రథాన్ని గ్రామంలోని పురవీదుల గుండా రథాన్ని భక్తుల నమో వీరభద్రాయ నామస్మరణతో గ్రామపంచాయతీ కార్యాలయం వరకు తీసుకెళ్లి అక్కడ కురవి గ్రామ ప్రజల సౌకర్యార్థం మంగళహారుథులు అర్పించేందుకు ఉంచారు. గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో మంగళహారుతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం రథాన్ని దేవస్తానానికి తీసుకొచ్చి ఉత్సవ మూర్తులను ఆలయంలో పునప్రవేశింపచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్, వేదపండితులు శ్రీకర్, అర్చకులు శ్రీనివాస్, పుణ్యమూర్తి,



విజయ్‌కుమార్, తేజశర్మ,శివుడు, ఆలయ ఈవో సత్యనారాయణ, ఆలయ చైర్మన్ రామునాయక్, సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహరావు, ఎంపిటిసి చిన్నం భాస్కర్, ధర్మకర్త మేకనాగిరెడ్డి, కొణతం విజయ్, సిహెచ్ మల్లయ్య, వెంకటరమణ, శ్రీశైలం, రమేష్ పలువురు భక్తులు, గ్రామప్రజలు పాల్గన్నారు.

### -పూర్ణాహుతి,బండ్లుతిరుగుట పారువేట

మండలకేంద్రంలోని శ్రీభద్రకాళిసమేత వీరభద్రస్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సంలో భాగంగా పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్వామివారు ఊరేగింపుశావపై వేంచేసి కత్తిచేతపట్టి పారువేటకు బయలుదేరారు. ఈ పారువేట గ్రామశివారు ప్రజలు స్వామివారికి ఆహ్వానం పలికి నీళ్ల ఆరబోశారు. ఈ పారువేట ద్వారా గ్రామప్రజల పాడిపంటలు పండి సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని గ్రామ ప్రజలు కోరుకుంటారు. అనంతరం 6గంటలకు బండ్లుతిరుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేరడ నుండి వచ్చే ప్రభ బండ్లు స్వామివారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి బండ్లుతిరుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## మానుకోట అథ్లెట్ అసోసియేషన్ ఎన్నిక




మహబూబాబాద్,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లా అథ్లెట్ అసోసియేషన్ జిల్లా కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అబ్జర్వర్ కైలాష్, డివైఎస్‌వో అనిల్, రిటర్నింగ్ అధికారిగా న్యాయవాది సంత కృష్ణ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు జరిగాయి. అథ్లెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు,జనరల్ సెక్రటరిగా నాగమణి, వైస్ ప్రసిడెంట్‌లుగా జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, వాసవిక్లబ్ కిషోర్‌కుమార్, శోభన్‌బాబు,ఎల్.రవి, జాయింట్ సెక్రటరిగా ఎ.దాక్షినాయక్, జి.వీరన్న, ఆర్.నాగమణి, మధుసూదన్, ఈసి సభ్యులుగా సుదర్శన్, భద్రయ్య, పార్వతి,రెడ్డి, సురేష్‌లను ఎన్నుకోవడం జరిగింది.

## ఏ క్షణం ఏం జరుగుతుందో..

### -ద్విచక్ర వాహనం క్రైన్ ఢీ ఒకరు మృతి

మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:



కొంతమంది వాహనం నడిపెటప్పుడు జాగ్రత్త కలిగినప్పటికి కూడా మన ఎదురుగా, వెనుక నుండి వచ్చే వాహనదారులు ఏ క్షణంలో ఎటువైపు నుండి ఢీకొంటారో అనే ఆందోళన సామాన్య ప్రజలల్లో వ్యక్తమవుతుంది. ఇలాంటి సంఘటనే శుక్రవారం మండలంలోని అమనగల్ గ్రామశివారు ప్రాంతంలో క్రైన్ బండి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా మరోకరికి తీవ్రగాయాలైన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. వరంగల్ జిల్లాలోని రాయపర్తి మండలం మురిపిరాల గ్రామానికి చెందిన బోస్ మధు(25) అదే గ్రామానికి చెందిన దగ్గరి బందువైన అశోక్‌తో కలసి మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి ద్విచక్రవాహనంపై వస్తున్న క్రమంలో క్రైన్ బండి కూడా మహబూబాబాద్‌కు వస్తుండగా అమనగల్ గ్రామసమీపాన క్రైన్‌బండి ద్విచక్రవాహనాన్ని వెనుకభాగం నుండి ఢీకొనడంతో మధు అక్కడికక్కడే మృతిచెందగా వెనక ఉన్న అశోక్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన తెలుసుకున్న రూరల్ ఎస్సై అరుణ్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం మృతుడు మధుకు వివాహం జరుగగా 9నెలల క్రితం ఆనారోగ్యంతో భార్య మృతిచెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు.

## వ్యాధి నిర్ధారణకు రక్తనమూనాలు సేకరణ

గార్ల, ఫిబ్రవరి24 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణంలో ముల్కనూరు ప్రాధమిక ఆరోగ్యకేంద్రం ఆద్వర్యంలో శుక్రవారం వైద్య శిభిరం ఏర్పాటు చేసి వ్యాధినిర్ధారణకు రక్తనమూనాలు సేకరించడం జరిగింది. ఈసందర్బంగా ముల్కనూరు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ అవినాష్ మాట్లాడుతు గిరిజన ప్రాంతాలలో కిడ్నికి సంబందించిన వ్యాధులు రావడానికి గల కారణాలు తెలుసుకోవడం కోసం ఐసిఎంఆర్, ఎన్ఐఎన్ ప్రాజెక్టు ఆదేశాల మేరకు వైద్యశిభిరం నిర్వహించి 50మంది నుండి రక్తనమూనాలు సేకరించడం జరిగిందని తెలిపారు. సేకరించిన రక్తనమూనాలను రిసెర్చ్ సెంటర్ పంపించి తగు కారణాలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. వైద్యశిభిరం ఏర్పాటుకు మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ సహకారం అందించారని అందుకు వైద్యసిబ్బంది తరుపున కృతజ్ఞతలు తెలిపారు. రేపు శనివారం మండల పరిధి పూమ్యతండా గ్రామంలో వైద్యశిభిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రాజెక్టు అసిస్టెంట్ హుస్సేన్, ప్రీతి, టెక్నిషియన్ శ్రావణి, ఎంఎల్‌హెచ్‌పిలు గోపి, అనిత, సూపర్‌వైజర్లు శ్రీహరి, ఇస్మాయిల్‌బేగ్, ఏఎన్‌ఎంలు పద్మ, స్వప్న, పార్వతి, సునిత, తదితరులున్నారు.

# ఏం చెద్దాం..కనీస సభ్యులు కూడ లేరు... వాయిదా వేద్దామా..! : ఎంపిపి

**-మండల సర్వసభ్య సమావేశం వాయిదా**

**-అధికారులు,ప్రజాప్రతినిధుల గైరాజర్‌పైఆగ్రహం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు**

*నెల్లికుదురు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*

మండలంలోని అయా గ్రామాల ప్రజాసమస్యలపై ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించుకునే సర్వసభ్యసమావేశానికి ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. ఈ సమావేశంలో అయా గ్రామాల ప్రజాప్రతినిధులు వారి గ్రామాల్లోని ప్రజలకు ఉన్న సమస్యలను సర్వసభ్యసమావేశంలో వివిద ప్రభుత్వ శాఖల వారిగా సమీక్ష నిర్వహించటంతో పాటు పరిష్కార మార్గాలు చెసుకునే వీలుంటుంది. ఇంత ప్రాముఖ్యత ఉన్న మండల సర్వసభ్య సమావేశం మధ్యాహ్నం 1గంటకు ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు అధ్యక్షన నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ శేషాద్రీ సర్క్యులర్ జారీచేశారు. ఐనప్పటికి మండల సర్వసభ్య సమావేశానికి కేవలం నల్గురు ఎంపిటీసిలు నెల్లికుదురు మేచరాజుపెల్లి ఎంపిటీసి ఎర్రబెల్లి మాదవి( ఎంపిపి),ఎంపిటీపి వెన్నారకుల వాణిశ్రీనివాస్,నైనాల ఎంపిటీసి పెరుమాండ్ల గుట్టయ్య, ఆలేరు ఎంపిటీసి. ఇక సర్పంచ్‌లు నెల్లికుదురు బీరవెళ్ళి యాదగిరిరెడ్డి,బడితండ సర్పంచ్ నరేష్, నల్లగుట్టతండ బీముడు, సొళ్ళతండ సర్పంచ్ మంగ్యా, మేచరాజుపెల్లి సర్పంచ్ వెలిశాల లక్ష్మిదేవెందర్‌రావు, వస్రాంతండ సర్పంచ్ జయమాన్‌సింగ్, రామన్నగూడెం కాశమల్ల పద్మసాయిలు, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి రహిమాన్‌లు మాత్రమే సమావేశానికి




# సర్పంచ్‌ల సమస్యలు పరిష్కరించకుంటే మార్చి 1నుండి ప్రత్యేక కార్యచరణ చేపడుతాం

**-సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదగిరిరెడ్డి**

*నెల్లికుదురు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*



సర్పంచ్‌ల సమస్యలు పరిష్కరించకుంటే, మార్చి 1నుండి ప్రత్యేక కార్యచరణ చేపడుతామని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షులు బీరవెళ్ళి యాదగిరిరెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు బానోతు బీముడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో నెల్లికుదురు సర్పంచ్,రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షులు బీరవెళ్ళి యాదగిరిరెడ్డిమాట్లాడుతూ....రాష్ట్రంలో 90శాతం మంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన అంటే మా ప్రభుత్వానికి చెందిన సర్పంచ్‌లే ఉన్నారన్నారు. కానీ ప్రభుత్వం రావాల్సిన అభివృద్ది నిధులు రాకపోవడంతో ఏపార్టీకి చెందినా బాదలు చెప్పుకోక తప్పేటట్టు లేదన్నారు. గత 6 నెలలుగా పంచాయతీ నిధులు జమకాకపోవడంతో అనేక మంది సర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల్పడి చనిపోతున్నారన్నారు. ఎస్ఎఫ్‌సీ, టిఎఫ్‌సీ నిధులు రాకపోగా, అందకు సంబందించిన యాఫ్‌ను కూడ రద్దుచేశారన్నారు. దీనితో సర్పంచ్‌లకు ఎన్ని బిల్లులు రావాలో...ఎప్పుడోస్తాయో తెలియని అయోమయ పరిస్థితి నెలకొందన్నారు. కనీసం సిబ్బంది జీతాలు, వీధి నిర్వాహణ కూడ చేయలేని దయనీయ స్థితి దాపురించిందన్నారు. ఇదిఇలా ఉండగా జనరల్ ఫండును గ్రామాల్లో వసులు చేస్తె అవికూడ ప్రభుత్వ ఖాతాల్లో జమచేయాలంటున్నారన్నారు, దీనితో కనీసం గ్రామాల్లో వసులు చేసిన పంచాయతీ బిల్లులు కూడ గ్రామపంచాయతీకి వచ్చే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. పల్లెప్రగతి అని మొదటి మూడు సంవత్సరాలు మాత్రమే ఏనెల అనెల బిల్లులు ప్రభుత్వం ఇవ్వడంతో సిబ్బంది జీతాలు ఇచ్చాం అన్ని సవ్యవంగా జరిగాయి. కానీ నేడు బిల్లులు రాకపోవడంతో సిబ్బందికి కూడ జీతాలు ఇవ్వక ఇబ్బందుల్లో పడెస్తున్నట్లౌతుందన్నారు. సెంట్రల్ ఫండ్ 15పైనాన్సు నిధులు రాక సంవత్సం అవుతుందన్నారు. ఇలా అభివృద్ది నిధులు ఇవ్వకపోతే గ్రామస్వరాజ్యం ఏలా సాధ్యం అవుతుందన్నారు. ఇప్పటికైన కైంద్ర, రాష్ట్రప్రభుత్వాలు తక్షనమే నిధులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బండితండ గుగులోతు నరేష్, కాచికల్ శ్రీనివాస్, సొళ్ళతండ మంగ్యా, చిన్ననాగారం గాయపు జయపాల్‌రెడ్డి, వస్త్రాం తండ జయమాన్‌సింగ్, మేచరాజుపెల్లి వెలిశాల లక్ష్మిదేవెందర్‌రావు, రామన్నగూడెం కాశమల్ల పద్మసాయిలు పాల్గొన్నారు.

# ఘనంగా వెంకటేశ్వరస్వామి కళ్యాణం

**-పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి ఎర్రబెల్లి**

*తొర్రూరు రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*



పురాతన దేవాలయాలకు పూర్వవైభవం తీసుకోస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి,నీటిపారుదల శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పట్టణంలోని వెంకటేశ్వరస్వామి వార్షికోత్సవ వేడుకలు మూడవరోజు ఘనంగా నిర్వహించారు. గురువారం రాత్రి ఈ వేడుకలకు హాజరైన మంత్రి ఎర్రబెల్లిదయాకర్‌రావు హాజరుకాగా ఆలయ తరుపున డాక్టర్ కుందూరు రాజేందర్‌రెడ్డి దంపతులు పుష్పగుచ్చం అందించగా ఆలయ స్థానాచార్యులు ఓలేటి యాదగిరిచార్యులు,అర్చకులు ఆరుట్ల శ్రీకాంతచారి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి,అమ్మవారికి మేళతాళాల నడుమ పట్టువస్త్రాలు సమర్పించారు. వేదమంత్రాలతో విశ్వక్సేన ఆరాధన వాస్తుదేవ పుణ్యహవచనం,కంకణదారణ, తలంబ్రాలతో కన్నుల పండుగగా కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాంచంద్రయ్య, జెడ్పిటిసి శ్రీనివాస్, వైస్‌చైర్మన్ సురేందర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, ఎన్నమనేని శ్రీనివాస్, దొంగరి శంకర్, దేవేందర్‌రెడ్డి, సీతారాములు, రామిని శ్రీనివాస్, కె.యాదగిరిరెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, రాంనర్సయ్య, కిరణ్,రాంబాబు, ప్రభాకర్, కృష్ణమూర్తి, ఉపేందర్, గీతారెడ్డి, ప్రసూన, రేణుక,మంజుల,శోభ,విజయలక్ష్మి,కృపాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో దంతాలపల్లి పాఠశాల విద్యార్థినులు

*దంతాలపల్లి,ఫిబ్రవరి24,ప్రభాతవార్త*



ఈ నెల 28న సైన్స్‌డే సందర్భంగా మహబూబాబాద్‌లో జరిగిన సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో దంతాలపల్లి ఉన్నతపాఠశాలకు చెందిన విద్యార్థినిలు శ్రీవాణి, జ్యోత్స్నలు ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లాస్థాయిలో మూడవస్థానం పొందడం జరిగింది. ఈ సందర్భంగా ఈ పాఠశాల ప్రధానోపాద్యాయులు బి.శ్రీనివాస్ ఉన్నతపాఠశాల తరుపున ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరి వై.హర్షవర్ధన్,గైడ్ టీచర్ వేణుగోపాల్, సీనియర్ ఉపాద్యాయులు బ్రహ్మ నందరెడ్డి, జలాల్,రేణుకాదేవి, యాకుబ్‌అలీ,పద్మావతి ఉపాద్యాయ బృందం పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

# అశోక్ కుటుంబానికి అండగా ఉంటాం : కాంగ్రేస్

*నర్సింహులపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*



మండలంలోని గోపతండాకు చెందిన చెన్నూరు అశోక్ (37) అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం ఈ మేరకు కాంగ్రేస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ రామచంద్రనాయక్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ...మృతుడు అశోక్ కుటుంబానికి కాంగ్రేస్ పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద నాగారం స్టేజీసర్పంచ్ బొబ్బ సామిరెడ్డి,గోపతండ ఉప సర్పంచ్ ఆజ్మీర రాజేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమిత్రలకు కనీస వేతనం అమలు చేయాలి

*మర్రిగూడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*

వైద్య ఆరోగ్యశాఖ గత 15 సంవత్సరాలుగా ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఆరోగ్య మిత్రలకు తమకు హోదాకు తగినట్లు సరైన కేడర్ కల్పించి కనీస వేతనం అమలు చేసి తమ కుటుంబాలను ఆదుకోవాలని, తమ కుటుంబాలను ఆదుకోవాలని ఆరోగ్యమిత్రల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించలేక ఇటీవల కొంత మంది ఆరోగ్యమిత్రలు ఆత్మహత్యలు చేసుకున్నప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి పరిహారం ఇవ్వలేదన్నారు. ప్రస్తుతం ఆరోగ్యశ్రీతో పాటు ఈహెచ్ఎస్, ఆయుష్మాన్ భారత్‌తో పాటు ఈ కేవైసీ పని కూడా తమతోనే చేపిస్తున్నారని అందుకు సంబంధించి కనీస సౌకర్యాలు కూడా ప్రభుత్వం కల్పించడం లేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ఆరోగ్య మిత్రలందరినీ స్కిల్డ్ ఎంప్లాయీస్‌గా గుర్తించాలని కోరారు.

# గొర్రెలకు సోకే వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

*తుంగతుర్తి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:*



గొర్రెలకు మేకలకు సోకే వ్యాధులపై గొర్రెల పెంపకం దారులకు సరైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా పశువైద్యాదికారి శ్రీనివాస్‌రావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొత్తగూడ గ్రామంలో నిర్వహిస్తున్న నట్టల నివారణ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులతో మాట్లాడారు. గొర్రెలకు మేకలకు ప్రతి మూడు నెలలకు ఓసారి నట్టల నివారణ మందును తాపించడం వల్ల కడుపులో ఉన్న నట్టలు పడిపోయి అవి ఆరోగ్యంగా పెరుగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా 4500 గొర్రెలకు నట్టల నివారణ మందు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడి రవిప్రసాద్, డాక్టర్ నరేష్, గొర్రెల మేకల సంఘం మండల అద్యక్షులు ప్రవీణ్, హరిప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పాకాల వాగులో యువకుడి శవం

## సర్వాపురం వాసిగా గుర్తింపు
## అనుమానాస్పద మృతిగా ఆరోపణ



మార్చురీ దగ్గర రమేష్ మొదటి భార్య,పిల్లలు, తల్లి

**గూడూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

నర్సంపేట శివారు సర్వాపురం గ్రామానికి చెందిన ఎల్లాపురపు రమేష్ (35) అనే యువకుడు గూడూరు వద్ద పాకాల వాగులో శవంగా తేలాడు. పట్టణ శివారులోని బ్రిడ్జి వద్ద వాగులో శుక్రవారం ఉదయం ఓ వ్యక్తి మృతదేహం పైకి తేలి ఉండడాన్ని ఆ మార్గంలో వెళ్లేవారు గుర్తించి పోలీసులకు సమాచారమందించారు. వెంటనే ఎస్ఐ సతీష్‌గౌడ్ అక్కడికి చేరుకొని మృతదేహాన్ని వాగులో నుండి బయటకు తీయించి మృతదేహంపై ఉన్న ఆనవాళ్లతో పాటు మృతుడి ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేసారు. మృతదేహాన్ని పక్కనే ఉన్న మార్చురీలో భద్రపరిచారు. మృతదేహాన్ని గుర్తించిన వారు ఉంటే పోలీస్‌స్టేషన్‌లో వచ్చి కలవాలని పోస్టింగ్ పెట్టడంతో



రమేష్ మృతదేహం

నర్సంపేట శివారు సర్వాపురం గ్రామానికి చెందిన మృతుడి తల్లి శ్యామల, భార్య భవాని ఆమె ఇద్దరు పిల్లలు మార్చురి వద్దకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి గుర్తుపట్టారు. రమేష్‌ది అనుమానాస్పద మృతిగా వారు ఆరోపించారు. వారు ఇద్దరు చెప్పిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. సర్వాపురం గ్రామానికి చెందిన రమేష్ పదమూడు సంవత్సరాల క్రితం భవాని అనే యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వారికి ఇద్దరు కుమారులు కూడా కలిగారు. అయితే ఆరేళ్ల క్రితం మరో వివాహితతో వివాహేతర సంబంధం పెట్టుకున్న రమేష్ తనను, పిల్లలను వదిలేసి వెళ్లాడని, అప్పటి నుండి ఆమెతోనే చెన్నారావుపేట మండలం అమీనాబాద్ ప్రాంతంలో ఉంటున్నాడని భవాని తెలిపింది. ఇప్పటి వరకు తమ ఇంటివైపు కూడా రాని రమేష్ వాగులో శవంగా కనిపించడం తమకు అనుమానంగా ఉందన్నారు. వాట్సాప్‌ల ద్వారా వచ్చిన రమేష్ ఫోటోలను చూసి తాము ఇక్కడికి రావడం జరిగిందని తెలిపారు. కాగా రమేష్ కుటుంబ సభ్యుల నుండి శు క్రవారం రాత్రి వరకు తమకు ఫిర్యాదు అందలేదని, ఫిర్యాదు అందిన తర్వాత దీనిపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతామని ఎస్ఐ సతీష్‌గౌడ్ తెలిపారు. కాగా పోలీసులు కూడా రమేష్‌ది అనుమానాస ్పద మృతిగా భావిస్తూ ఆ కోణంలోనే విచారణ చేపట్టనున్నట్లు తెలిసింది.




చర్లపల్లి జైలుకు గుడుంబా వ్యాపారులు

గూడూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

గూడూరు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కేసముద్రం మండల భవానీతండాకు చెందిన నల్లబెల్లం, గుడుంబా వ్యాపారులు ఇద్దరిపై పిడి యాక్టు అమలు చేసి చర్లపల్లి జైలుకు తరలించినట్లు ఎక్సైజ్ సిఐ ఎన్.భిక్షపతి తెలిపారు. తండాకు చెందిన నల్లబెల్లం, నాటుసారాయి వ్యాపారులు నూనావత్ కిషన్, నూనావత్ రాములను జిల్లా కలెక్టర్ ముందు హాజరు పరచగా వారిపై పిడియాక్టు కింద కేసులు నమోదు చేసారని, ఆయన ఆదేశాల మేరకు వారిద్దరిని చర్లపల్లి జైలుకు తరలించడం జరిగిందని తెలిపారు. వీరిద్దరు నాటు సారాయి తయారీకి ఉపయోగించే నల్లబెల్లం, పటికను తరచుగా కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ నుండి ఈ ప్రాంతానికి రవాణా చేసేవారని, ఇలా రవాణా చేస్తూ పలు మార్లు పట్టు పడగా కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో వీరిద్దరిని ఈనెల 23న జిల్లా కలెక్టర్ శశాంక ముందు హాజరు పరచగా పిడి ఆర్డర్స్ జారీ చేసారని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఇలాంటి అక్రమ వ్యాపారాలకు పాల్పడే వారిపై నిఘా వేసి ఉంచడం జరిగిందని, పట్టు బడిన వారిపై చట్టపరంగా కఠిన చర ్యలు తీసుకుంటామని అన్నారు.

# వార్ రెడ్డి సంక్షేమసంఘం మండల అధ్యక్షునిగా మధుసూదన్‌రెడ్డి

**బచ్చన్నపేట, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :**

జిల్లాకేంద్రంలో వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ రెడ్డి(వార్) రెడ్డిసంక్షేమ సంఘం బచ్చన్నపేట మండల అధ్యక్షునిగా కొన్నె గ్రామానికి చెందిన ఉమ్మెంతల మధుసూదనరెడ్డిని నియమిస్తూ జనగామ జిల్లా అధ్యక్షుడు లింగాల శ్యామ్‌సుందర్ రెడ్డి నియామక పత్రాన్ని వెల్ఫేర్ అసోసియేషనన ఆఫ్‌రెడ్డి రెడ్డిసంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా సంజీవరెడ్డి చేతుల మీదుగా మధుసూదన్‌రెడ్డికి అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డిలు అనగానే అగ్రవర్ణ కులం అని ఈ అగ్రవర్ణ కులంలో కూడా ఎంతోమంది పేదలు ఉన్నారని, అలాంటి వారికోసం, మహిళలకోసం విద్యార్థులకోసం రెడ్డికార్పోరేషన్ ఏర్పాటుకోసం తనవంతు కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గురునాథరెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మినుకూరి లక్ష్మారెడ్డి, బడెకోల్ క్రాంతికుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



# ద్రోహులను కఠినంగా శిక్షించాలి..



**కొడకండ్ల, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :**

వరంగల్ జిల్లా ఎంజీఎం ఆస్పత్రిలో సీనియర్ డాక్టర్ సైఫ్ వేధింపులు తాళలేక జూనియర్ విద్యార్థి ధరావత్ ప్రీతీ ఆత్మహత్యాయత్నంపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని, ద్రోహులను కఠినంగా శిక్షించాలని ఇది ముమ్మాటికి ప్రభుత్వ కుట్రేనని మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షుడు సురేష్‌నాయక్ అన్నారు. గిరిజన అమ్మాయిపట్ల జరిగిన అన్యాయన్ని ప్రభుత్వమే బాధ్యత వహించి ద్రోహులను కఠినంగా శిక్షించాలని, విద్యార్థిపట్ల నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపల్, సూపరింటెండెంట్‌లను సస్పెండ్ చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మండల ఎస్టీసెల్ అధ్యక్షులు జాటోత్ రాహుల్‌నాయక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధర్మారపు భిక్షపతి, మండల సీనియర్ నాయకులు జంగిలి జగన్నాథం, మండల కార్యదర్శి ఐత రాజు, రాజు పాల్గొన్నారు.

# గబ్బెట గ్రామసబ్‌సెంటర్‌కు ఫ్యాన్ బహుకరణ



**రఘునాథపల్లి, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :**

మండలంలోని గబ్బెట గ్రామంలోగల ఆరోగ్య సబ్‌సెంటర్‌కు మారజోడు రాంబాబు యువసేన ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్యాన్ బహుకరించారు. గబ్బెట గ్రామం ఆరోగ్య సబ్‌సెంటర్‌లో కంటవెలుగు నిర్వహిస్తున్న సందర్భంగా ఫ్యాన్ బహుకరణ చేసినట్లు రాంబాబుయువసేన వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లకొండ శివప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ జిట్టబోయిన రాజు, ఉపసర్పంచ్ వెలిశాల రేణుక, అశోక్, ఎంపీటీసీ గూడెల్లి శిరీష సురేష్, వార్డు సభ్యుడు ఎండి.రంజానన, తిరుమల్‌ప్రసాద్, సోమయ్య, గ్రామ కార్యదర్శి, ఏఎన్ఎం యశోద, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుపంపిణీ

**జఫర్‌గడ్, ఫిబ్రవరి24ప్రభాతవార్త :**

పేద ప్రజలకు వరం లాంటిది సీఎం సహాయ నిధి అని జఫర్‌గడ్ వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆదేశాల మేరకు ఉప్పుగల్లు గ్రామానికిచెందిన ఎండి. యాకూబ్‌కు సీఎం కేసీఆర్ సహాయ నిధి చెక్కును అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాటాడుతూ పేదప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాయి నరేష్‌గౌడ్, నాయకులు ధనుంజయ్ గౌడ్, గ్రామనాయకులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి

**బచ్చన్నపేట, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :**



నిరుపేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ వారి ఆర్థిక స్వాలాంబనే లక్ష్యంగా సీఎం కేసీఆర్,రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని పార్టీ మండల అధ్యక్షుడు బొడిగెం చంద్రారెడ్డి అన్నారు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలకేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు కాగా లబ్ధిదారులు అయిన సాల్వాపూర్ గ్రామానికిచెందిన శివకుమార్‌కు రూ.60వేలు, లింగంపల్లికి చెందిన నర్సమ్మకు రూ.40వేలు, కె.భిక్షపతికి రూ.40వేలు, ఇటికాలపల్లికి చెందిన మహ్మద్ అజిరాబి రూ.48వేలు, పడమటికేశ్వాపూర్‌కు చెందిన రజిత రూ.28వేలు, జి.యాదగిరి రూ.13,500 విలువైన చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు షబ్బీర్, కేసీరెడ్డిపల్లి ఎంపీటీసీ కర్ణాల వేణుగోపాల్, ఫిరోజ్, పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో దంతాలపల్లి



**దంతాలపల్లి,ఫిబ్రవరి24,ప్రభాతవార్త**

ఈ నెల 28న సైన్స్‌డే సంద ర్భంగా మహబూబాబాద్‌లో జరిగిన సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో దంతాల పల్లి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలు శ్రీవాణి, జ్యోత్స్నలు ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లాస్థాయి లో మూడవస్థానం పొందడం జరిగింది. ఈ సందర్భంగా ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాస్ ఉన్నతపాఠశాల తరు పున ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని అభినందింఆచరు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరి వై. హర్షవర్ధన్, గైడ్ టీచర్ వేణుగోపాల్, సీనియర్ ఉపాధ్యాయులు బ్రహ్మానందరెడ్డి, జలాల్, రేణుకాదేవి, యాకుబ అలీ, పద్మావతి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలకు సన్నద్ధం కావాలి

**మార్చి 25 నుండి ఉమ్మడి జిల్లాలో సీపీఐ పాదయాత్ర**

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

ప్రజాపోరాటాలకు సీపీఐ శ్రేణులు సన్నద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ జిల్లా కార్యదర్శుల, ముఖ్య నాయకులు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షత వహించగా కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పాలక పార్టీలు విఫలం అయ్యాయని, హామీల అమలు కోసం ప్రజలను సమీకరించి పోరాడాలని అన్నారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం అయిందని దేశాన్ని కార్పొరేట్‌లకు తాకట్టు పెట్టి దివాళా తీచించిందనని అన్నారు. మోడీ నమ్మిన బంటు ఆదానికి ప్రభుత్వ రంగ సంస్థలను దోచి పెట్టారని, ఆధానీ కుంభకోణంపై విచారణ జరపించాలని డిమాండ్ చేశారు. విపక్ష పార్టీల నాయకులపై సీబీఐ ఈడీలను ప్రయోగిస్తున్న మోడి ప్రభుత్వం ఆదానీపై ఎందుకు ప్రయోగించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంపై మోడి ప్రభుత్వానిది సవితల్లి ప్రేమ అని, విభజన హామీలను అమలు చేయకుండా రాష్ట్రానికి, ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీరని అన్యాయం చేసారని అన్నారు. వరంగల్ జిల్లా సమగ్రాభివృద్ధి, విభజన హామీల అమలుకై సీపీఐ ఈ నెల 25 నుండి పాదయాత్ర చేపడుతుందని తెలిపారు. మహబూబాబాద్ జిల్లా బయ్యారం నుండి ప్రారంభం కానున్న ఈ పాదయాత్ర ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందని ఈ పాదయాత్రకు ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, వరంగల్, జనగామ, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శులు మేకల రవి, సీహెచ్ రాజారెడ్డి, బీ. విజయసారథి, రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ బాష్‌మియా, తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, బుస్సా రవీందర్, దండు లక్ష్మణ్, మండల సదాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.




# పురపాలక సంఘం బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్



**నర్సంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

స్థానిక పురపాలక సంఘం 2023-2024 అంచనా బడ్జెట్ సమావేశంలో జిల్లా కలెక్టర్ గోపి పాల్గొన్నారు. శుక్రవారం చైర్మన్ గుంటి రజిని కిషన్ అధ్యక్షతన వార్షిక బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఆధాయ వ్యయాలను పరిశీలించి వచ్చే ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ కేటాయించారు. మున్సిపాలిటికి ఆదాయం పన్నుల రూపంలో 5కోట్ల 7లక్షల ఆరువేలు, అద్దెల ద్వారా రూ.1కోటి 16లక్షలు, సానిటేషన్ రూ.35లక్షల60వేలు, పట్టణ ప్రణాళిక విభాగం నుంచి రూపాయలు కోటి 55లక్షలు, ఇంజనీరింగ్ విభాగం నుంచి రూపాయలు ఒక కోటి 9లక్షలు 50వేలు, నాన్‌ప్లాన్ గ్రాంట్ నుంచి రూ. 3కోట్ల 20లక్షలు, ప్లాన్ గ్రాంట్ నుంచి రూ.60లక్షలు రాబడి ఉందని అంచనా వేశారు. అదేవిధంగా వ్యయాలు, వేతనాలు రూపాయలు 4కోట్ల 50లక్షలు, సానిటేషన్ విభాగం 94.5, కరెంటు చార్జీలు రూ.కోటి ఒక లక్ష, గ్రీన్ బడ్జెట్ రూ.92లక్షల 31వేలు, మిగులు బడ్జెట్ 9లక్షల 90వేలు ఇంజనీరింగ్ విభాగం రూ.89లక్షలు, అడ్మినిస్ట్రేషన్ ఖర్చు రూ.62.90, పట్టణ ప్రణాళిక విభాగం 2లక్షలు, వార్డుల వారిగా ఖర్చు రూ59లక్షలు, నాన్‌ప్లాంట్ గ్రాంట్ రూ.3కోట్ల 20లక్షలు, ప్లాన్ గ్రాంట్ రూ. 60లక్షలు అంచనావేసి ప్రతిపాధనలను అమోదించారు. ఈ సమావేశంలో అడీషనల్ కలెక్టర్ తానాజీ వాకాడే. మున్సిపల్ కమీషనర్ వెంకటస్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటరెడ్డి, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల కోసం ముఖ్యమంత్రికి లేఖ

**వార్త కథనంతో కదలిన వివిధ సంఘాలు**



**నల్లబెల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

గత నాలుగు నెలలుగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు రాకపోవడంతో పారిశుద్ధ్య కార్మికుల గోడు పట్టదా అని గురువారం వార్త పత్రికలో కథనం రావడంతో ఈ కథనానికి స్పందించిన వివిధ సంఘాల నాయకులు కథనంతో మమేకమై పారిశుద్ధ్య కార్మికుల కష్టాలను తెలుసుకొని శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు స్థానిక సబ్‌పోస్టాఫీస్ ద్వారా రిజిస్టర్ పోస్టు చేశారు. ఈ సందర్భంగా దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య అనగారిన వర్గాల ఐక్య వేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోర్నెల్, వికలాంగుల హక్కుల పోరాట సమితి నల్లబెల్లి మండల అధ్యక్షుడు పులి రమేష్‌గౌడ్‌లు మాట్లాడుతూ రెక్కాడితే కాని డొక్కాడని కుటుంబాల నుండి వచ్చిన పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం ఇచ్చే జీతమే ఆధారమని అలాంటి నిరుపేద పారిశుద్ధ్యకార్మికులకు నాలుగు నెలలుగా వేతనాలు రాకపోవడం బాదాకరమన్నారు. కరోనా కష్టకాలంలో సైతం ప్రజా సేవలో ముందుండి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు భరోసాను కల్పించిన పారిశుద్ధ్య కార్మికులకు వెంటనే ముఖ్యమంత్రి కేసిఆర్ స్పందించి జీతాలను విడుదల చేయడంతో పాటు మరింత ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవాలని వారు కోరారు. దీని కోసమే ముఖ్యమంత్రికి పోస్టుద్వారా లేఖ పంపించినట్లు వారు తెలిపారు.



పారిశుద్ధ్య కార్మికుల

గోడు పట్టదా?

2 లో..

నల్లబెల్లి, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలో పనిచేసే సిబ్బందిని పారిశుద్ధ్య కార్మికులుగా నామకరణం చేసి వారిని గుర్తించింది. ఈ నేపథ్యంలో గత నాలుగు నెలలుగా వారికి ప్రభుత్వం వేతనాలు అందించక పోవడంతో అన్నమో రామచంద్రా అని బిక్కు బిక్కుమని కార్మికులు వారి గోడును ఎవరికి చెప్పుకోవాలో అని అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు.

నాలుగు నెలలుగా రాని జీతాలు

అన్నమో రామచంద్ర అంటూ బిక్కు బిక్కుమంటున్న కార్మికులు

# ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మున్సిపల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు, పట్టణ ప్రాంతాలలో రెండు పడకల గదుల నిర్మాణం, 58, 59, 76 ప్రభుత్వ జీవోల ప్రకారం చేయవలిసిన క్రమబదీకరణ, పోడు భూములు, ఆయిల్ ఫామ్ సాగుపై జిల్లా కలెక్టర్‌లతో సమావేశం నిర్వహించారు. సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పట్టాలు లేకుండా ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములు, ఆబాది గ్రామకంఠం, శిఖం, వక్ఫ్, దేవాదాయ భూముల, మొదలగు వివరాలను ప్రొఫార్మా వన్ ప్రకారం సేకరించామని, సదరు భూమి క్రమబద్ధీకరణ చేసేందుకు గల అవకాశం ప్రాతిపదిక, అనుసరించాల్సిన విధానంపై నివేదికలు తయారు చేయాలని కలెక్టర్‌లకు సీఎస్ సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 58, 59 ప్రకారం ప్రభుత్వ భూములు, గ్రామకంఠం, ఆబాది మొదలగు కారణాల వల్ల హోల్డ్‌లో పెట్టిన దరఖాస్తులు మరోసారి పరిశీలించాలని ప్రొఫార్మ వన్ ప్రకారం సేకరించాలని సమాచారం. సదరు దరఖాస్తులను సరిచూసుకొని నిర్ణయం తీసుకోవాలని సీఎస్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు శిబిరాలను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు సీఎస్ అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 25 పని దినాలలో 5186 లక్షల మంది ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించామని జిల్లాలకు చేరే ప్రిస్క్రిప్షన్ కళ్లద్దాల పంపిణి పూర్తి చేసి వివరాలు ఆన్‌లైన్‌లో వెంటనే నమోదు చేయాలన్నారు. పోడు భూముల పంపిణి సంబంధించి జిల్లా స్థాయి కమటీ వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లాలో ఆమోదించిన పోడు పట్టా వివరాలను డౌన్‌లోడ్ చేసి ఒకసారి సరి చూసుకోవాలని పట్టాపాస్‌పుస్తకాలు ముద్రణ చేయాలని సీఎస్ సూచించారు. ఆయిల్ ఫామ్ సాగు క్రింద ఏర్పాటు చేసుకున్న లక్ష్యాలను మార్చిలోగా పూర్తి చేయాలన్నారు. తెలంగాణకు హరితహారం క్రింద వచ్చే సీజన్‌లో నాటే మొక్కలు స్థానికంగా నర్సరీ నుంచి సిద్ధం చేసుకోవాలని, దీనికి సంబంధించి అవసరమైన కార్యాచరణ అమలు చేయాలని సీఎస్ అన్నారు. వీడియో కాన్షరెన్స్‌లో కలెక్టర్ సీక్తాపట్నాయక్, డీఎస్‌వో వసంత, డీటీడబ్ల్యూవో ప్రేమకళారెడ్డి, డీఎంహెచ్‌వో సాంభివరావు, డీఆర్వో వాసుచంద్ర, పరకాల ఆర్డీవో రాములు తదితరులు పాల్గొన్నారు.



# నిక్షయ దివాస్ డే సందర్భంగా విద్యార్థులకు టీబీ పైన అవగాహన సదస్సు

**ప్రభాతవార్త- పోచమ్మమైదానం:**

హనుమకొండ నగరంలోని దర్గా ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు టీబీపైన అవగాహన కార్యక్రమ సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్వైజర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టీబీకీ సంబంధించిన లక్షణాలు, తీసుకోవాలసిన జాగ్రత్తలు ఒక వేళ టీబీ వచ్చిన వ్యాదిగ్రస్తులు ఏ రకమైన ముందు వాడాలో వివరిస్తూ ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అలాగే టీబీ వచ్చిన వారికి ప్రభుత్వం తరుపున నెలకు 500 రూపాయలు చొప్పున పౌష్టికాహారం కోసం వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని అలాగే టిబి గురించి భయపడకుండా అందరు అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా విద్యార్థులు టిబీ గురించి తీసుకొని వాళ్ల ఇంట్లో ఉన్న కుటుంబ



సభ్యులకు ఇతర చుట్టుపక్కల వాళ్లకి టీబీ గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్వైజర్ విజయ్‌కుమార్ ల్యాబ్, సూపర్వైజర్ జనార్ధన్, పాఠశాల ప్రధానచార్యులు కృష్ణమూర్తి, ఏఎన్‌ఎం ఆశ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాలను పర్యవేక్షిస్తాం..

**జిల్లా కలెక్టర్ కె.శశాంక**

**మహబూబాబాద్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:**

ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల లక్ష్యాలను నిర్ణీత వ్యవధిలో పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటామని అదేవిధంగా కంటివెలుగు శిభిరాలను పర్యవేక్షిస్తామని జిల్లా కలెక్టర్ కె.శశాంక నివేదించారు. శుక్రవారం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాలులో హైద్రాబాద్ నుండి రాష్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారితోపాటు మున్సిపల్ స్పెషల్ చీఫ్ సెక్రటరి అరవింద్ కుమార్, రాష్టస్థాయి ఉన్నతాధికారులతో ఎనమిది అంశాలైన కంటివెలుగు, పట్టణ ప్రాంతాల్లో రెండుపడకల గదుల ఇళ్ల నిర్మాణం, 58,59 ప్రభుత్వ జీవోల ప్రకారం చేయాల్సిన క్రమబద్ధీకరణ, పొడుభూములు, ఆయిల్‌ఫామ్‌సాగు, హరితహారం, ప్రభుత్వ కార్యాలయాల తరలింపుపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు ఒక లక్ష 65వేల 442మందికి కంటి పరీక్షలు నిర్వహించామని, 24,530మందికి రీడింగ్ గ్లాస్‌లు అందజేయగా 10,855మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసులు ఆర్డర్ ఇవ్వగా 2467 వచ్చాయని అందులో 1751జోళ్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అటవీశాఖ అధికారి రవికిరణ్, అదనపుకలెక్టర్ డేవిడ్, ఆర్డీవోలు కొమురయ్య, రమేష్, డిఆర్‌డిఏ అధికారి సన్యాసయ్య,ఆయా శాఖల అధికారులు ఛత్రునాయక్, సూర్యనారాయణ, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, జిల్లా వైద్యాధికారి హరిష్‌రాజు, అంబరీష, సదానందం, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

